# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
5 ఫిబ్రవరి 2026




## ఐసీఏఐ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం

**ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకోనున్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నూతన భవనం**

**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం)**

నగరంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా కరీంనగర్ శాఖ నూతన భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు. హౌసింగ్ బోర్డు పరిధిలో 35 గుంటల విస్తీర్ణంలో అత్యాధునిక సదుపాయాలతో ఈ భవనాన్ని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. కరీంనగర్,బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సీఏ రామిడి సంతోష్, సీఏ యర్ర తిరుపతయ్య అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్య క్రమానికి ఐసీఏఐ జాతీయ అధ్యక్షులు సీఏ చరణ్‌జోత్ సింగ్ నందా ముఖ్య అతిథిగా హాజరై వేదమంత్రాల నడుమ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీఏఐ ఉపాధ్యక్షులు సీఏ ప్రసన్న కుమార్ డి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఏ ముప్పాల శ్రీధర్, సీఏ దయాని వాస్ శర్మ, రఘునాథన్ పాల్గొని కార్యక్రమానికి శోభను చేకూర్చారు.దక్షిణ ప్రాంతానికి చెందిన సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు, సీఏ మధుకర్ నారాయణ హిరేగంగే, సీఏ రాజేంద్ర కుమార్ పి, సీఏ శ్రీప్రియా కే తదితరులు హాజరై నిర్మాణ పనులకు శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు సీఏ వనపట్ల శేఖర్ రెడ్డి, సీఏ గాంద్రెడ్డి శ్రీనివాస్, సీఏ బెక్కంటి అజయ్ కుమార్, సీఏ కారుకురి మల్లేశం, సీఏ మార్గం శ్యాంసుందర్ తదిత రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఈ నూతన భవనాన్ని అత్యాధునిక ప్రమాణాలతో నిర్మించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సుమారు 1000 మంది చార్టర్డ్ అకౌంటెంట్లు, సిఏ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా స్మార్ట్ క్లాస్‌రూమ్స్, డిజిటల్ లైబ్రరీ, అత్యాధునిక సెమినార్ హాల్స్, కాన్ఫరెన్స్ రూమ్స్, శిక్షణ కేంద్రాలు, పరిశోధన సదుపాయాలు, సభ్యుల పరస్పర సమావేశాల కోసం ప్రత్యేక వేదికలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని టెక్నాలజీ ఆధారిత శిక్షణా కార్యక్రమాలకు అనుకూలంగా భవనాన్ని రూపుదిద్దనున్నట్లు తెలిపారు.ఈ భవనం నిర్మాణం పూర్తయిన తరువాత కరీంనగర్ మాత్రమే కాకుండా పరిసర జిల్లాల సిఏ విద్యార్థులు, వృత్తి నిపుణులకు ఇది ప్రముఖ శిక్షణా కేంద్రంగా మారనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. సిఏ రంగంలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కేంద్రం కీలక పాత్ర పోషించనుందని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ ప్రాంతానికి చెందిన చార్టర్డ్ అకౌంటెంట్లు, సిఏ విద్యార్థులు, ఐసీఏఐ సభ్యులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేద విద్యార్థులకు అండగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్

**ఇష్టపడి చదవండి ఐదు లక్షల బహుమతి గెలుచుకోండి**

**ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బంపర్ ఆఫర్**

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం)**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించుకుంటే వారికి ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారాన్ని అందించనున్నట్లు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ జమ్మికుంట బ్రాంచ్ గంధం శ్రీనివాస్ తెలిపారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మాట్లాడారు. జమ్మికుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదు వుతున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థుల అభ్యున్నతి కోసం శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈ సంవత్సరం వినూత్న నగదు బహుమతిని ప్రకటించింది. గ్రామీణ ప్రాంతాలలోని పేద విద్యార్థులు అత్యుత్తమ చదువులు చదవాలనే సంకల్పంతో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ నూతన ఒరవడికి నాంది పలికింది. దీనిలో భాగంగా జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల మరియు బాలుర పాఠశాలలో బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ చేపట్టిన నగదు ప్రోత్సాహక బహుమతి గురించి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులలో మొదటి స్థానాన్ని దైవసం చేసుకున్న వారికి 5 లక్షల రూపాయల నగదు బహుమతి రెండవ స్థానాన్ని పొందిన వారికి 3 లక్షల రూపాయల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 19 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గాలకు లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతితో పాటు 612 మండలాలలో చదువుతున్న విద్యా ర్థులలో మండల టాపరుగా నిలిచిన ప్రతి విద్యార్థికి పదివేల రూపాయల నగదు బహుమతి అందజేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రులకు చదువు భారం కాకుండా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ అందిస్తున్న ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎం ఎం రాజేందర్, ఏజీఎం పివి లక్ష్మణ్ మేనేజర్ గంధం శ్రీనివాస్ సిబ్బంది షాహిద్ తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదు

**ప్రజల మనోభావాలకు తగ్గట్లుగా అభ్యర్థులు ఎంపిక చేయడం జరిగింది**

**గెలుపే లక్ష్యంగా అన్ని రకాలుగా అన్ని విధాలుగా అభ్యర్థులు ప్రయత్నం చేయాలి**

**జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం)**

డిసిసి కార్యాలయంలో కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యులు అంజన్ కుమార్ అధ్యక్షతన కరీంన గర్ కార్పొరేషన్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులతో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మానకొండూర్ ఎమ్మెల్యే పిసిసి ఎస్సిసి సెల్ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ , అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ వ్యలిచాల రాజేందర్ రావు , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు పలువురు ముఖ్య నేతలు హాజరైనారు.ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, అభ్యర్థుల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదని ఎవరు వద్ద మీరు పైరవీలు చేయలేదు ఎవరికి డబ్బులు ఇవ్వలేదు అయినా కాంగ్రెస్ పార్టీ పట్ల నిబద్ధతతో ఉన్నవా రికి పార్టీ టికెట్లు కేటాయించడం జరిగింది. అన్నారు.ప్రజ లకు మనోభావాలకు తగ్గట్లుగా అభ్యర్థులు ఎంపిక చేయడం జరిగింది కరీంనగర్ కార్పొరేషన్ విజయం ఈ రాష్ట్రానికి, ప్రభుత్వానికి పార్టీకి గొప్ప గుర్తింపు తీసుకు వచ్చే విజయం కావాలన్నారు. మంచి పేరున్న నాణ్యత గల నాయకులను ఈ రాష్ట్రానికి అందించిన జిల్లా కరీంనగర్, ఖ్యాతిని నిలబెట్టాలని దేశానికి వెన్నె తెచ్చిన పీవీ నరసింహారావు, జువ్వాడి చొక్కా రావు లాంటి ఎంతో మంది వి జిల్లా నుండి వచ్చినవారేనని,మనం కార్పొరేషన్ గెలుస్తున్నాం అనే మనో ధైర్యంతో అభ్యర్థులంతా తమ గెలుపు కోసం కృషి చేయండి,అన్ని పార్టీలకంటే ప్రచారంలో మీరు ముందు ఉండాలి,అభ్యర్థులు పట్టుద లతో గెలవాలని లక్ష్యసాధన తో పని చేయాలని 66 డివిజన్లకు సంబంధించి 340కు పైగా దరఖాస్తు వచ్చి నప్పటికీ 66 మందికి టికెట్లు కేటాయించడం జరిగింది. అందులోను సమర్ధులైన వారికి తప్పకుండా పార్టీ న్యాయం చేస్తుంది అన్నారు.టికెట్ రానివారికి, పార్టీ పద వులలో ప్రాధాన్యత కల్పిస్తామని,జిల్లా పరిషత్, సుడా, సింగిల్ విండో, గ్రంథాలయం ఇతర నామినేటెడ్




పదవుల్లో పార్టీ కోసం కష్టపడ్డ వ్యక్తులకు తప్పకుండా అవకాశాలు ఇస్తాము అన్నారు. ఈ కార్యక్రమం లో ఏంఎల్ఏ కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, గురువారం రోజున చొప్పదండి గుమలాపూర్ లో నిర్వ హించనున్న ముఖ్యమంత్రి సభ విజయవంతం చేయడా నికి కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీకి గత వైభవం తీసుకు రావడానికి నాయకులు కృషి చేయాలి,అన్నారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, మనమంతా ఒక యుద్ధంలో ఉన్నాము ఒక్క క్షణాన్ని కూడా వృధా చేయకూడదు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంక్షేమ పథకాలను అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోజుకు 18 గంటలు కష్టపడుతున్నారు ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ అధికారంలోకి వచ్చింది.కొంతమందికి టికెట్లు రాక ఇబ్బందులు పడ్డారు జెండాలు మోసిన వారు బాధపడుతు న్నారు. మీ అందరికీ తో పార్టీ టికెట్లు నిర్ణయించడం జరిగింది మీరు ఏ విషయంలోను వినక్కి పోకూడదు ఎట్టి పరిస్థితిలో కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి అన్నారు.గెలుపే లక్ష్యంగా అన్ని రకాలుగా అన్ని విధాలుగా అభ్యర్థులు ప్రయత్నం చేయాలి,ఓటర్లను మన వైపు చెప్పుకోవడానికి భవిష్యత్తులో వారి అవసరాలను ఇబ్బందులను పరిష్కరించడం కోసం ఈ తరపున పూర్తి సహకారం అందించే విధంగా వారికి విశ్వాసం కలిగి విధంగా ప్రచారంలో వ్యూహంగా ప్రయత్నించాలిని, సుడా పరిధిలో పలు ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరిగింది వాటన్నిటిని ప్రచారంలో భాగంగా అవసరా లుగా ఉపయోగించుకోవాలి అన్నారు.

డ్రైనేజీలు రోడ్లు ఇంకేదైనా అవసరాలు ఉంటే సుడా పక్షాన నిధి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ హౌస్ పెయిడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం)**

గుమ్లాపూర్ లో గురువారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ కు కరీంనగర్ నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.బుధవారం రాజేంద్ర రావు మీడియాతో మాట్లాడుతూ, కార్పొరేషన్ ఎన్నిక లను పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు ముఖ్యమంత్రి హాజరవు తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కరీంన గర్ రూరల్ మండలంలోని 14 గ్రామాలు, కొత్తపల్లి మండలంలోని ఆరు గ్రామాల నుంచి కాంగ్రెస్ నాయకులు సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు కార్యకర్తలు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు ప్రజలు వేలాదిగా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. సుమారు ప్రతి గ్రామం నుంచి 700 మందిని తరలించేందుకు కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలని సూచించారు. కార్లు ద్విచక్ర వాహనాలు డీసీఎంలు ఇతర వాహనాల ద్వారా గురువారం మధ్యాహ్నం ఒంటిగంట వరకు గుమ్లాపూర్ చేరుకోవాలని రాజేంద ర్రావు తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను కాంగ్రెస్ నాయకులు సర్పంచులు సీనియర్ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలను కార్యకర్తలను పెద్ద సంఖ్యలో తరలించే ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి గుమ్లాపూర్ రావడం శుభసూచి కమని రాష్ట్రంలో చేపడుతున్న బృహత్తర కార్య క్రమాలపై ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విని గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు నాయకులు సర్పంచులు మాజీ ప్రజా ప్రతిని ధులు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని రాజేందర్రావు పేర్కొన్నారు.

## కాగజ్‌నగర్‌లో స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లను పరిశీలించిన అదనపు కలెక్టర్ దీపక్ తివారి

**కాగజ్‌నగర్, ఫిబ్రవరి 04 (నినాదం)**

ఎన్నికల ప్రక్రియలో భాగంగా కాగజ్‌నగర్ పట్టణంలోని డి.ఏ.వి పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ కౌంటింగ్ హాళ్లను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల బుధవారం క్షుణ్ణంగా పరిశీలించారు.భద్రత మరియు వసతులపై సమీక్ష సందర్శనలో భాగంగా అధికారులు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను స్వయంగా తనిఖీ చేశారు. కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన కింది అంశాలపై అధికారు లతో సమీక్ష నిర్వహించార నిఘా సీసీ కెమెరాల పనితీరు నిరంతర పర్యవేక్షణ.మౌలిక వసతులుఅంత రాయం లేని విద్యుత్ సరఫరా తాగునీటి సౌకర్యంపారి శుధ్యం కేంద్రం పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ శుభ్రత.అధికారులకు ఆదేశాలు క్షుణ్ణంగా ఉంచాలని అన్నారు స్ట్రాంగ్ రూమ్‌ల రక్షణ విషయంలో ఎటువంటి



అలసత్వం వహించకూడదని, నిబంధనల ప్రకారం అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ హాల్స్‌లో సిబ్బందికి మరియు ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్య క్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి డిప్యూటీ ఈఈ రామాదేవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.శంకర్ ఇతర రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దైవచింతన కలిగి ఉండాలి

**ఆలయ అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం**

**మాజీ జెడ్పిటిసి మాలతి కృష్ణారెడ్డి**

**చేవెళ్ల ఫిబ్రవరి 04 (నినాదం):-**

ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం చేవెళ్ల మండలంలోని దేవరంపల్లి గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మి అనంతపద్మ నాదస్వామి ఆలయ వార్శికోత్సవము సందర్భంగా చేవెళ్ల మాజీ జడ్పీటీసీ సభ్యులు మాలతి కృష్ణారెడ్డి గుడికి విరాళంగా 1లక్ష రూపాయల చెక్కును గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని,



ఆధ్యాత్మికతోనే మానసిక ప్రశాంతత, దొరుకుతుందని అన్నారు.. దైవచింతల ద్వారా మనసు ప్రశాంతంగా ఉంటుందని అన్నారు... ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ సర్పంచ్ నరహరి రెడ్డి గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యంతోనే క్యాన్సర్‌ను జయించవచ్చు: కేఎల్ఆర్

**జన్యుపర మహమ్మారిని ముందే గుర్తించాల్సిన అవసరం**

**కాలుష్యం, ఆహార కల్తీపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**మహేశ్వరం, ఫిబ్రవరి 4 (నినాదం)**

జీవనశైలిలో వస్తున్న వేగవంతమైన మార్పులు, ఆహార అలవాట్లలో అవకతవకలు, పెరుగుతున్న ఇన్ఫెక్షన్లు, జన్యుపరమైన వ్యాధుల కారణంగా క్యాన్సర్ వచ్చే ప్రమాదం రోజురోజుకు తీవ్రమవుతోందని మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి, మాజీ కెమిస్ట్రీ అధ్యాపకులు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవిష్యత్తులో చిన్నా–పెద్దా, పేద–ధనిక అనే తేడా లేకుండా క్యాన్సర్ మహమ్మారి సమాజాన్ని కుదిపేసే స్థాయిలో విజృంభించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రస్తుతం క్యాన్సర్ కేసులు పెరుగుతున్న తీరును గమనిస్తే, రాబోయే కాలంలో ఇది అత్యంత ప్రమాదకర వ్యాధిగా మారే అవకాశం ఉందన్నారు. అయితే క్యాన్సర్‌ను భయపడాల్సిన వ్యాధిగా కాకుండా, ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స, ధైర్యంతో ఎదుర్కొంటే పూర్తిగా జయించగల వ్యాధిగా ప్రజలు భావించాలని KLR సూచించారు. క్యాన్సర్ లక్షణాలను ప్రారంభ దశలోనే గుర్తిస్తే ఆధునిక వైద్య చికిత్సల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. క్యాన్సర్ బారిన పడి కూడా ఎంతో మంది ప్రముఖులు ధైర్యంగా ఈ వ్యాధిని ఎదుర్కొని విజయవంతంగా కోలుకుని, నేడు ఇతర రోగులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన గుర్తు చేశారు. వారి జీవితాలే క్యాన్సర్ రోగులకు ధైర్యం, ఆశ, ఆత్మవిశ్వాసం నింపుతున్నాయని పేర్కొన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) నివేదికలను ఉటంకిస్తూ, పర్యావరణ కాలుష్యం, కల్తీ ఆహారం, మారుతున్న జీవనశైలుల వల్ల సుమారు 37 శాతం క్యాన్సర్ కేసులు సంభవిస్తున్నాయని KLR తెలిపారు. ముఖ్యంగా కొన్ని ఐదు రకాల క్యాన్సర్లు ప్రస్తుతం అత్యంత ప్రమాదకరంగా మారుతున్నాయని, వాటిపై ప్రజలు ప్రత్యేకంగా అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. క్యాన్సర్ నివారణకు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవర్చుకో వడం, నిత్య వ్యాయామం చేయడం అత్యంత అవసరమని ఆయన అన్నారు. అలాగే పొగాకు ఉత్పత్తులు, మద్యపానం, కల్తీ ఆహారంకు పూర్తిగా దూరంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాజం మొత్తంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని, ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటేనే ఈ మహమ్మారిపై విజయం సాధించవచ్చని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై బాధ్యత తీసుకోవాల్సిన సమయం ఆసన్న మైందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.



## సెప్టిక్ ట్యాంక్ స్థలములో అక్రమ భవనం సీజ్ చేసిన హైడ్రా అధికారులు




**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 4 నినాదం**

జిహెచ్ఎంసి నార్సింగ్ కి సర్కిల్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో సెప్టిక్ ట్యాంక్ కమ్యూనిటీ హాల్ లను ఆక్రమించి అక్రమ భవనాలను హైడ్రా అధికారులు సీజ్ చేశారు. బుధవారం వెంకటేశ్వర కాలనీలో కమ్యూనిటీ హాల్ సెప్టిక్ ట్యాంకు స్థలాలలో అక్రమంగా భవంతులను సీజ్ చేసిన హైడ్రా అధికారులు హైడ్రా పరిశీలనలో కమ్యూనిటీ హాల్ స్థలానికి సంబంధించిన ఎల్ఆర్ఎస్ నకిలీ అని గుర్తించబడింది. 1996 తేనెంటూ లేఅవుట్‌ను ఆమోదించబడినట్లు చూపిస్తూ, లేఅవుట్‌లో ఉన్న ప్లాట్ల వివరాలను ఆధారంగా చేసుకుని భూకబ్జాదారులు కమ్యూనిటీ హాల్, సెప్టిక్ ట్యాంక్ స్థలాలను ఆక్రమించినట్లు హైడ్రా పరిశీలనలో తేలింది. సెప్టిక్ ట్యాంక్ స్థలం విషయంలో అక్రమంగా హౌస్ నంబర్ అసెస్‌మెంట్ ఆధారంగా హెచ్ఎమ్‌డీఏ అనుమతులు పొందినట్లు గుర్తించబడింది. అనంతరం జరిగిన విచార ణలో సంబంధిత ఎల్ఆర్ఎస్ నకిలీ అని హెచ్ఎమ్‌డీఏ నిర్ధారించినట్లు హైడ్రా తెలిపింది. ఈ పరిణామాల నేపథ్యంలో హైడ్రా అధికారులు ఇప్పటికే ఆక్రమణకు గురైన స్థలంలో నిర్మించిన ఐదు అంతస్తుల భవనాన్ని స్వాధీనం చేసుకున్నారు. కాలనీ అసోసియేషన్ సభ్యులు దాఖలు చేసిన కోర్టు రిట్ పిటిషన్ నేపథ్యంలో, హైడ్రా ద్వారా ఓపెన్ స్పేస్, సెప్టిక్ ట్యాంక్, కమ్యూనిటీ హాల్ స్థలాల తీసుకొని సీజ్ చేశారు.

## శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లె కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**మహేశ్వరంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు.. కాకి ఈశ్వర్ ముదిరాజ్ అభినందనలు**

**మహేశ్వరం, ఫిబ్రవరి 4 (నినాదం):**

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో శివగంగ ఆలయ కమిటీ చైర్మన్ ఆల్లె కుమార్ గారి 47వ జన్మదినం సందర్భంగా ఘనంగా శుభాకాంక్షల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఆల్లె కుమార్‌ను ప్రత్యేకంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాకి ఈశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... శివగంగ ఆలయ అభి వృద్ధికి ఆల్లె కుమార్ గారు అంకితభావంతో పనిచేస్తూ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించ డంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో కూడా మరింత సేవాభావంతో ప్రజలకు సేవలందిస్తూ, దీర్ఘాయుష్షు, ఆరోగ్యంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియో జకవర్గ అధ్యక్షుడు గదగుటి హరికృష్ణ ముదిరాజ్,



కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండలం చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ యూత్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నడి కూడా రాకేష్ ముదిరాజ్, మహేశ్వరం వ్యాపార సముదాయాల సంఘం అధ్యక్షుడు ఒగ్గు శ్రీశైలం, మహేశ్వరం హెల్త్ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ పాండురంగయ్య, శివగంగ ఆలయ కమిటీ డైరెక్టర్ కనిగట్ల శ్రీశైలం, మహేశ్వరం వ్యాపార సముదాయ సంఘం ఉపకో శాధికారి కడమోని బాలయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్య యాదవ్, గట్టుపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కృష్ణా నాయక్ తదితరులు పాల్గొని ఆల్లె కుమార్‌కు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
5 ఫిబ్రవరి
2026


## అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారంతో చిన్నారుల భవిష్యత్‌కు బాట

**ఆరోగ్యంగా ఎదగాలంటే సమతుల్య ఆహారమే పునాది**

**పిల్లల శారీరక,మానసిక వికాసానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**




**మహేశ్వరం, ఫిబ్రవరి 4 ( నినాదం) :** చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అన్న నినాదాన్ని ఆచరణలోకి తీసుకువచ్చే దిశగా అంగన్వాడి పాఠశాలల్లో పిల్లలకు పోషకాహారం అందజేయడం కీలకంగా మారింది. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణతో పాటు శారీరక-మానసిక వికాసాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా పోషకాహార పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోంది. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రతిరోజూ గుడ్డు, పాలు, పౌష్టికాహారం, కూరగాయలతో కూడిన భోజనం అందించడం ద్వారా పోషక లోపాలను తగ్గించే ప్రయత్నం జరుగుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పేద వర్గాల పిల్లలకు ఈ పథకం వరంలా మారింది. చిన్న వయస్సులో సరైన పోషకాహారం అందితేనే శరీర ఎదుగుదలతో పాటు మేధస్సు అభివృద్ధి సాధ్యమవుతుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పోషకాహారం వల్ల పిల్లల్లో రక్తహీనత, బలహీనత, ఎత్తు-బరువు లోపాలు తగ్గుతున్నాయని అంగన్వాడి కార్యకర్తలు పేర్కొంటున్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం పిల్లలు మరింత చురుకుగా ఉండటం, పాఠాలపై ఆసక్తి పెరగడం గమనించవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా మైసిగండి గ్రామ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్ ప్రేమ జవహర్ లాల్ మాట్లాడుతూ... "చిన్నారుల ఆరోగ్యంపై పెట్టుబడే గ్రామాభివృద్ధికి పునాది. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం వల్ల పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతున్నారు. ఇది భవిష్యత్ తరాలకు బలమైన బాట వేస్తుంది. ప్రతి తల్లి--తండ్రి తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి" అని పిలుపునిచ్చారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలు, సహాయకులు పిల్లల ఆరోగ్యం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. కేంద్రాలకు అవసరమైన మౌలిక వసతులు, భవనాలు, వంట సామగ్రి, తాగునీరు, శుభ్రతపై గ్రామపంచాయతీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. అంగన్వాడి కేంద్రాలు కేవలం భోజనం అందించే స్థలాలే కాకుండా పిల్లలకు ప్రాథమిక విద్య, ఆటల ద్వారా నేర్పు, శుభ్రత అలవాట్లు, ఆరోగ్య అవగాహన కల్పించే కేంద్రాలుగా మారుతున్నాయని స్థానికులు తెలిపారు. దీంతో తల్లిదండ్రుల్లో అంగన్వాడి పాఠశాలలపై విశ్వాసం మరింత పెరుగుతోందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ... ప్రభుత్వ పోషకాహార పథకం వల్ల పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన ఆహారం అందుతోందని, భవిష్యత్తులో ఈ పథకాన్ని మరింత విస్తరించాలని కోరారు. పిల్లల ఆరోగ్యమే రాష్ట్ర సంపదగా భావించి, అంగన్వాడి కేంద్రాల ద్వారా అమలవుతున్న పోషకాహార పథకం చిన్నారుల జీవితాల్లో వెలుగులు నింపుతోందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హిరాసింగ్ నాయక్, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షల అసిస్టెంట్ కమిషనర్‌కు ఘన సన్మానం



**కాగజ్‌నగర్ ఫిబ్రవరి 4(నినాదం) :** ఇటీవల కొమురం భీమ్ జిల్లా పదవ తరగతి పరీక్షల ఇన్చార్జి అసిస్టెంట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె. జనార్ధన్ ని కాగజ్‌నగర్ మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం ఘనంగా సన్మానించారు. మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు పర్స చంద్రశేఖర్ మండలంలోని వివిధ పాఠశాలల గెజిటెడ్ హెడ్ మాస్టర్లు జనార్ధన్ ని శాలువాలు కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. పదవ తరగతి పరీక్షల నిర్వహణలో ఆయన బాధ్యతలు స్వీకరించడం పట్ల విద్యాశాఖ వర్గాల్లో హర్షం వ్యక్తమైంది. ఈ కార్యక్రమంలో వాసాల ప్రభాకర్ మండల విద్యాధికారి పర్స చంద్రశేఖర్ జిల్లా గెజిటెడ్ అధ్యక్షులు మండలంలోని అన్ని పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ సిబ్బంది. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, పరీక్షల ప్రక్రియను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు జనార్ధన్ అనుభవం ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు.

## సింగరేణి యాజమాన్యం నియంత పోకడ మానుకోవాలి

**సర్ఫేస్ ఖాళీలను వీకేపీ ఉద్యోగులతో భర్తీ చేయాలి**

**కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 04(నినాదం):** సింగరేణి యాజమా న్యం నియంతలా వ్యవహరిస్తూ ఇష్టారీతిన సర్క్యులర్లను జారీ చేయ డం మానుకోవాలని, యాజమాన్యం తీరుతో కార్మికుల్లో ఆందోళన నెలకొంటుందని కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అన్నారు. ఈ మేరకు బుధవారం వకీల్ పల్లి మైన్ ఐ ఎన్ టి యు, ఏ ఐ టి యు సి, టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆర్జీ-2 జీఎం కార్యాల యం ముందు బైటాయించి యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ..ఆర్జీ-2 ఏరియాలోని సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ఖాళీలను వకీల్ పల్లి ఉద్యోగులతో భర్తీ చేయాలని అన్నారు.అన్ని ఏరియాల ఉద్యోగులకు అవకాశం కల్పిస్తూ యాజమాన్యం ఇచ్చిన సర్క్యులర్ ను వెంటనే రద్దు చేయాలన్నారు. పై క్యాటగిరీలో పనిచేస్తున్న ఉద్యోగులకు సర్ఫేస్ జనరల్ అసిస్టెంట్ ప్రమోషన్ వస్తే బేసిక్ ప్రొటెక్షన్ కల్పించాలని, స్టాట్యుటరీ ట్రైనింగ్ చేసిన ఉద్యోగులకు రికవరీ చేసిన వేతనాన్ని చెల్లించాలని డిమాం డ్ చేశారు. అలాగే కార్మిక హక్కులను హరించి, కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బీజేపీ సర్కార్ కుట్రపూరితంగా అమలు చేస్తున్న నూతన లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికవర్గం ఐక్యంగా తిప్పికొట్టాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12న నిర్వహించతలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో బొంత రాజు, భూమయ్య, ర్యాకం శ్రీకాంత్,నరేష్, వెంకటేష్, జీవన్ లతో పాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి..!



**పాలేరు, ఫిబ్రవరి4 (నినాదం) :** పాఠశాలలో మధ్యాహ్నం భోజనం లో మెనూ ను ఖచ్చితంగా అమలు చేయాలని నేల కొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు ఆదేశించారు. మండలం లోని సదాశివాపురం ప్రభుత్వ పాఠశాల ను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం ను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మెనూ అమలు చేయాల్సిందేనన్నారు. నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పాఠశాలలో వెనకబడిన విద్యార్థుల పై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని సూచించారు. పదో తరగతి లో నూరు శాతం సాధించేలా కార్యచరణ ను రూపొందిచినట్లు తెలిపారు. వెనకబడిన విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమన్యయంతో అదనపు తరగతులు నిర్వహించాలని సూచించారు. పరీక్షల సమయం గడువు,దగ్గరకు వస్తున్నందున్న విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా వారిలో చైతన్యం నింపాలని సూచించారు. టీశాట్ తరగతులు పదో తరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. సీఎం కప్ క్రీడలను విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పల్లా రవికుమార్, ఉపాధ్యాయురాలు సత్యవతి లు ఉన్నారు.

## చెరువులకు నీళ్లు విడుదలపై ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అధికారులతో సర్వే

**మూడు చెక్కలపల్లికి ఎమ్మెల్యే రాక**



**నల్లబెల్లి, ఫిబ్రవరి 4 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నర్సంపేట నియోజకవర్గంలో సాగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు కీలక చర్యలు చేపడుతున్నారు. ఎర్ర చెరువు, శంషాబాద్ కుంట, కన్నారావుపేట కుంటతో పాటు రుద్రగూడెం నేషనల్ హైవే వరకు ఉన్న అన్ని చెరువులకు నీళ్లు విడుదల చేసే దిశగా అధికారులు బుధవారం సమగ్ర సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో భాగంగా ఆయా చెరువుల స్థితి, నీటి ప్రవాహ మార్గాలు, అవసరమైన పనులు తదితర అంశాలను అధికారులు,పరిశీలించనున్నారు. సాగునీరు సమర్థంగా అందేలా ప్రణాళిక రూపొందించడమే ఈ సర్వే ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. చెరువులకు నీళ్లు వదులుటకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించేందుకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్వయంగా గురువారం మూడు చెక్కలపల్లి గ్రామానికి రానున్నారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. సాగునీటి అంశం రైతులకు అత్యంత,కీలకమైనదైనందునఈ కార్యక్రమానికి మూడు చెక్కలపల్లి గ్రామంతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పరిసర గ్రామాల రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్థానిక నాయకులు విజ్ఞప్తి చేశారు.

## లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలి

**పత్రిక ఆవిష్కరణలో చైర్మన్‌కు ఘన ఆహ్వానం**



**మహేశ్వరం, ఫిబ్రవరి 4 (నినాదం) :** చంద్రాయణగుట్టలోని ప్రసిద్ధ శ్రీ స్వయంభు లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ముద్రించిన పూజా పత్రికను బుధవారం ఘనంగా ఆవిష్కరించారు. హనుమాన్ ఆలయం ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ చేతుల మీదుగా, చంద్రాయణగుట్ట శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం చైర్మన్ ఏ. మహేష్ గౌడ్ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఆలయ కమిటీ తెలిపిన వివరాల ప్రకారం, ఫిబ్రవరి 8 నుంచి 12 వరకు మాఘ బహుళ సప్తమి నుంచి ఏకాదశి వరకు ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ప్రతిరోజూ ప్రత్యేక అలంకారాలు, అభిషేకాలు, సేవలు, ఉత్సవ విగ్రహాల ఊరేగింపులతో స్వామివారి దర్శనం భక్తులను ఆకట్టుకోనుంది. ఈనెల ఫిబ్రవరి 10న స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ఈ ముఖ్యమైన ఉత్సవాలకు హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదులకంటి సత్యనారాయణ భక్తులను హృదయపూర్వకంగా ఆహ్వానించారు. పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, దేవస్థాన నిర్వాహకులు, ధర్మకర్తల మండలి సభ్యులు, చంద్రాయణగుట్ట డైరెక్టర్లు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో కళకళలాడాయి. బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులుగా జాడి అచ్యుతం



**నర్సంపేట ఫిబ్రవరి4( నినాదం ) :** నర్సంపేట నియోజకవ ర్గం లోని సర్పంచ్ ల ఫోరం ఖానాపురం మండల కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జాడి అచ్యుతం (అశోక్ నగర్) , ఉపాధ్య క్షుడిగా జాటోతు వినోద్ కుమార్ (కొత్తూరు) , ప్రధాన కార్యదర్శిగా పెసరు రాణి (బుధరావుపేట) , కోశాధికా రిగా పిండి అనూష (రంగాపురం) , సహాయ కార్యదర్శిగా మూడు దేవేందర్ (వేప చెట్టు తండా) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సర్పంచ్ ల ఫోరం మండల కమిటి ఎన్నిక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ,నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ , కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఎలగందుల రాజు, బోడ రమేష్ , ధారావతు మంజుల , భూక్యా భానుప్రసాద్ , బోడ విజయ ,ధనుసరిసురేష్ ,బానోతు సునీత తో పాటు ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం





**దమ్మపేట, ఫిబ్రవరి 4(నినాదం):** మండల పరిధిలోని చిల్లగుంపు గ్రామానికి చెందిన బొగ్గం రాము లలిత దంపతుల కుమార్తె యామీని ఓణీల అలంకరణ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సోయం వీరభద్రం బుధవారం హాజరై చిన్నారిని ఆశీర్వ దించారు. ఈ క్రమంలో వేడుకలకు హాజరైన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, ప్రజాపందా మాస్ లైన్ నాయకులను కలిసి ఆత్మీయంగా పలకరించారు. అనంతరం ములకల పల్లి మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి మామ సున్నం రాములు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసు కుని తాళ్లమడ గ్రామంలోని వారి నివాసానికెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట సున్నం సత్యనారాయణ బిఆర్ఎస్ యువ జన నాయకుడు కాకా శివశంకర్ ప్రసాద్, సున్నం ప్రసాద్, ప్రజాపంథ మాస్ లైన్ నాయకులు అమర్లపూడి రాము, గోకినేపల్లి ప్రభాకర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో బిజిగిర్ షరీఫ్‌లో షబేబరాత్ వేడుకలు





**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం) :** ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్ హజ్రత్ సయ్యద్ ఇంకుషావలీ రహమతుల్లాహ్ అలై దర్గాలో మంగళవారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు జరుపుకున్నారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మానవులందరి భవిష్యత్తుకు షబ్ ఎ-బరాత్ రాత్రి మార్గనిర్దేశనం చేస్తాడని ముస్లింల విశ్వాసం, ఈరోజు అల్లాహ్ తన భక్తుల 'రిజక్' (జీవనోపాధి)ని తదుపరి సంవత్సరానికి నిర్ణయిస్తాడు. రాబోయే ఏడాదికి ఎవరు ఏమి సాధిస్తారు? ఎవరికి ఎంత జీవనోపాధి లభిస్తుంది? ఇలా ప్రతి ముస్లిం యొక్క విధిరాత ఈరాత్రి నిర్ణయించబడుతుంది. అల్లాహ్ అందరి పాపాలు క్షమించడమే కాకుండా, ఏడాది పొడవునా చేయవలసిన కార్యాలను కూడా తన సేవకులలో ప్రతి ఒక్కరికీ పంచిపెడతాడు.ప్రతి వ్యక్తి ఏడాదిలో చేసిన పాప పుణ్యాల లెక్కలు కూడా ఈ రాత్రికి అల్లాహ్ ఎదుట ప్రవేశపెట్టబడుతాయి అని ప్రతి ముస్లింల విశ్వాసం. షబ్ ఎ-బరాత్ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు. పవిత్ర ఖురాన్ ను పఠించినారు. మానవజాతి శ్రేయస్సు కోసం దువా చేసినారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నౌమాన్ హష్మి, మౌలానా ఇర్ఫాన్ రజా మౌలానా అక్మల్ రజా గారు అల్లాహ్ సందేశాలను,ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజు చదివించినారు. అనంతరం మౌలానా నౌమాన్ హష్మీ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త (స) సతీమణి హజ్రత్ అయిషా ఒకసారి అర్ధరాత్రి నిద్రలేచి చూసేసరికి మొహమ్మద్ ప్రవక్త కనిపించలేదు. ఆమె వెతుక్కుంటూ బయటికి వెళ్లింది. జన్నతుల్ బఖీ అనే ఖనన వాటికలో సమాధుల మధ్య (ప్రవక్త (స) కనిపించారు. హుటాహుటిన ఆయన దగ్గరికి వెళ్లింది. భార్యను చూసిన ప్రవక్త (స) 'అయిషా! నన్నే అనుమానిస్తున్నావా? అల్లాహ్ మన్నింపు, కారుణ్యం కురిసే చేయి ఇది, అందుకే ఈ సమాధుల్లో శాశ్వతంగా నిద్రిస్తున్న వారి మన్నింపు కోసం అల్లాహ్ ను వేడుకుంటున్నాను' అని తన సతీమణికి వివరణ ఇచ్చారు ముహమ్మద్ ప్రవక్త (స).షాబాన్ నెల 15వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ఘటన ఇస్లామీయ చరిత్రలో నిలిచిపోయింది. రంజాన్ నెలకు 15 రోజుల ముందు జరిగిన ఈ ఘటనను "షబే బరాత్"గా జరుపుకొంటారు అని చెప్పినారు.ఈ రోజు రాత్రంతా ముస్లింలు జాగారం చేస్తూ మసీదుల్లో నమాజులు ఆచరించారు.షాబాన్ మాసంలో మృతి చెందిన తమ పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క సమాధుల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్ధనలు చేసినారు.తమ పూర్వీకుల సమాధులను సందర్శించినారు. వారి మగ్ఫిరత్ (మన్నింపు)కోసం దువా చేసినారు. దువా అంటే వేడుకోలు షాబాన్ నెల తొలి పదిహేను రోజులు ప్రవక్త (స) ఉపవాసాలు పాటించి రమజాన్ కు సంసిద్ధులయ్యే వారు. శుభాలు సమృద్ధిగా వర్షించే షాబాన్ నెలలో నిర్లక్ష్యానికి తావివ్వకుండ రంజాన్ నెలను స్వాగతించే విధంగా ఎవరికి వారు సన్నద్ధం కావాలి. వీలైనన్ని ఎక్కువ ప్రార్ధనలు చేసి దైవ సాన్నిధ్యాన్ని పొందాలి' అంటారు అబ్దుల్ ఖాదిర్ జిలాని రహ్మతుల్లా అలైహ్. సమాధులను సందర్శించడం వల్ల కనువిప్పు కలుగుతుందని ఉలేమాలు షబే బరాత్ సందేశాన్ని వివరించినారు. ఖబరస్తాన్ (ఖనన వాటిక)లో ప్రవేశించేటప్పుడు అస్సలాము అలైకుం 'యా ఆహలల్ ఖుబూర్' అని చెబుతూ లోనికి ప్రవేశించారు. 'సమాదుల్లో నిద్రిస్తున్న మీపై శాంతి శుభాలు కురియుగాక అన్నది దాని అర్థం. ముస్లిం సోదరులు అందరు కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అజ్మత్ షావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ముర్తుజాషావలి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ అక్బర్ షావలి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకున్నారు.ముస్లిం సోదరులు రాత్రంతా జాగరము చేసినారు.ఈ వేడుకల్లో జమ్మికుంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్. అంకుషావలి; దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌపిక్ హుస్సేన్, దర్గా కమిటీ కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు లతీఫ్ హుస్సేన్, అహ్మద్,జలీల్, ఇమ్రాన్ హుస్సేన్,తాజ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకత్వం వహించాలి

**శాంతిభద్రతలే లక్ష్యం**

**నూతన డీఎస్పీ ఆదినారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ రమేష్**



**కొత్తగూడెం, ఫిబ్రవరి4(నినాదం) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డివిజనల్ పోలీస్ సూపరింటెండెంట్ (డీఎస్పీ) ఆదినారాయణను ప్రజాప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని యువత సరైన దారిలో నడవడానికి పోలీస్ శాఖ మార్గదర్శకత్వం వహించాలని, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన దూదియా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ రమేష్, ఉపసర్పంచ్ గూగులోత్ నరేష్, హరియా తండా కాంగ్రెస్ ప్రధాన కార్యకర్త నునావత్ మురళి పాల్గొన్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా యువతలో అవగాహన పెంచుతూ, చిన్నచిన్న విషయాలకే గొడవలు తలెత్తకుండా శాంతియుత వాతావరణం కొనసాగించాలని వారు కోరారు. డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, యువత భవిష్యత్తే దేశానికి బలమని, చట్టం పరిధిలోనే అందరూ నడవాలని సూచించారు. గ్రామాల్లో శాంతి భద్రతలు పటిష్టంగా ఉండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పనిచేస్తుందని తెలిపారు. యువతకు ప్రోత్సాహం అందిస్తూ, నేరాలకు దూరంగా ఉంచే దిశగా ప్రత్యేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

# నినాదం
## తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం
5 ఫిబ్రవరి
2026


# అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అందాలి

**సామాజిక న్యాయ దినోత్సవంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం):** సమా జంలోని ప్రతి వర్గానికి సమాన అవకాశాలు, హక్కులు అందేలా సామాజిక న్యాయం చేరాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సామాజిక న్యాయ దినోత్సవం (సోషల్ జస్టిస్ డే)ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ సామాజిక న్యాయ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే హక్కులు, బాధ్యతలు, సామాజిక న్యాయం వంటి అంశాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడికి సమ న్యాయం అందే విధంగా వ్యవస్థ పనిచేయాలన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ పరిరక్షణ మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి మౌలిక హక్కు అని పేర్కొన్నారు. సామాజిక న్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కుని విద్యార్థులు ఉపన్యాసాలు ఇవ్వగా, పలు పోటీలు నిర్వహించారు. వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్, అధికారులు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వసతిగృహాల్లో సౌకర్యాల పర్యవేక్షణకు రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్‌పై కలెక్టర్ అధికారులకు వివరించారు. తహసీ ల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు వసతిగృ హాలను సందర్శించినప్పుడు అక్కడి సదుపా యాల వివరాలను ఫోటోలతో సహా యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ యాప్ ద్వారా వసతిగృహాల సమగ్ర సమాచారం సుల భంగా సేకరించడంతో పాటు, సదుపాయాల మెరుగుదలకు తోడ్పడుతుందని తెలిపారు. ప్రస్తుతం ఈ యాప్‌ను జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నామని, ఇది విజయవంతమైతే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందన్నారు. యాప్ వినియోగంలో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తినా లేదా సూచనలు ఉన్నా వెంటనే తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డీవో రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి యూనిఫామ్ ఇవ్వాలి

**ఐ.ఎఫ్.టి.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న**

**అర్జీ-3 జీఎంకు వినతి పత్రం అందజేత**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి 04(నినాదం):** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-3 డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న యాజమాన్యాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందితో కలిసి ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ కు వినతి పత్రాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి యాజమాన్యం ఖాకీ యూనిఫామ్ ఇవ్వాలని అన్నారు. అదేవిధంగా శ్రీజ సెక్యూరిటీ టెండర్లో గత టెండర్ ప్రకారం ప్రతిరోజు 71 మంది కార్మికులను విధులకు తీసుకు నేదని, ప్రస్తుతం కొత్త టెండర్ లో 59మందితో టెండర్ పిలిచారని దీనివల్ల కార్మికులు ఉపాధి రీత్యా నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. యాజమాన్యం పునః ఆలోచన చేసి పాత పద్ధతిలోనే కార్మికుల సంఖ్య ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో ఎం.రమేష్, కే.సంజీవ్, పి.రాజమౌళి, కే.శ్రీనివాస్ విజయ్ కుమార్, జి.చంద్రశేఖర్, ఎం.వెంకటేష్, బి.సాయికుమార్, బి.రాజేష్, పి.శ్రీనివాస్, జి.సతీష్, జి.అశోక్, కె.హరీష్, ఎల్.వినోద్, వి.సుధాకర్ తదితరులు ఉన్నారు.

# నిబంధనలు పాటించకుంటే చర్యలు



**మంచిర్యాల, ఫిబ్రవరి 4(నినాదం):** ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించ కుంటే చట్టపరమైన చర్యలు తప్పవని మంచిర్యాల పట్టణ సీఐ ప్రమోద్ రావు పేర్కొన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలో ఎన్టీఆర్ నగర్ లో ఎన్నికల కోడ్ గురించి స్థానిక ప్రజలకు చెప్పడం జరిగింది. ఎన్నికల్లో ఎవరు అక్రమాలకు పాల్పడకూడదని ఎన్నికల కోడ్ ఉల్లంఘించకూడదని ఇరు వర్గాలు శాంతియుతంగా ప్రచారం చేసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా ఎన్నికలు సజావుగా జరిగేలా తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి అక్రమాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని కోరారు.

# చెరువులను చిత్తడి నేలగా గుర్తించిన వాటిని రక్షించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4(నినాదం) :** చెరువులను చిత్తడి నేలగా గుర్తించిన వాటిని రక్షించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చెరువులను చిత్తడి నేలల గుర్తింపుపై జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య, ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ భార్గవ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిత్తడి నేలల క్రింద చెరువులను గుర్తించి రక్షించాల న్నారు. పెంచికల్ పేట మండలంలోని ఎల్లూరు చెరువును చిత్తడి నేలగా గుర్తించడం జరిగిందని, తద్వారా చెరువులు ఆక్రమణకు గురి కాకుండా కట్టడి చేయడం జరిగిందని తెలిపారు. చెరువును అభివృద్ధి చేసి నీటి సామర్థ్యం పెంచడం ద్వారా రైతులకు సాగు నీరు అందించవచ్చని, పశువులకు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని, రకరకాల పక్షులు వలస రావడం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చేయవచ్చన్నారు. తిర్యాణి మండలంలోని చెలిమెల ప్రాజెక్టును చిత్తడి నేలగా గుర్తించి అవసం మైన అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ లు గుణవంతరావు, ప్రభాకర్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు.


## చెరువులను చిత్తడి నేలగా గుర్తించిన వాటిని రక్షించాలి

**జిల్లా కలెక్టర్ కె.హరిత**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 4(నినాదం) :** చెరువులను చిత్తడి నేలగా గుర్తించిన వాటిని రక్షించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో చెరువులను చిత్తడి నేలల గుర్తింపుపై జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య, ట్రైనీ ఐ ఎఫ్ ఎస్ భార్గవ్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చిత్తడి నేలల క్రింద చెరువులను గుర్తించి రక్షించాలన్నారు. పెంచికల్ పేట మండలంలోని ఎల్లూరు చెరువును చిత్తడి నేలగా గుర్తించడం జరిగిందని, తద్వారా చెరువులు ఆక్రమణకు గురి కాకుండా కట్టడి చేయడం జరిగిందని తెలిపారు. చెరువును అభివృద్ధి చేసి నీటి సామర్థ్యం పెంచడం ద్వారా రైతులకు సాగు నీరు అందించవచ్చని, పశువులకు త్రాగునీరు అందుబాటులో ఉంటుందని, రకరకాల పక్షులు వలస రావడం ద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చేయవచ్చన్నారు. తిర్యాణి మండలంలోని చెలిమెల ప్రాజెక్టును చిత్తడి నేలగా గుర్తించి అవసం మైన అభివృ ద్ధి ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికా రి బిక్షపతి, జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా మత్స్యశాఖ అధికారి సాంబశివరావు, నీటిపారుదల శాఖ ఈ ఈ లు గుణవంతరావు, ప్రభాకర్, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు పాల్గొన్నారు


# ఉపాధి హామీ పనులపై సమీక్ష.



**ధర్మారం, ఫిబ్రవరి 4 (నినాదం) :** ధర్మారం మండల పరిషత్ కార్యాలయంలోఈ రోజు పెద్దపల్లి క్లస్టర్ పరిధిలోని ధర్మారం, పెద్దపెల్లి ,పాలకుర్తి అంతర్గాం నాలుగు మండలాలకు సంబంధించిన సాంకేతిక సహాయకులు మరియు క్షేత్ర సహాయకులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులపై సమీక్ష సమావేశం మండల పరిషత్ కార్యాలయం ధర్మారంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో. ప్రతి గ్రామ పంచాయతీకి 50 మందికి తగ్గకుండా కూలీలు పనికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం, ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలో బ్యాగు పిల్లింగ్ పూర్తి చేసి విత్తనాలు పెట్టించడం మరియు వ్యక్తిగత పనులను పూర్తి చేయడం. 30% కంటే తక్కువ ఉన్న పనులను మార్చిలోపు పూర్తి చేయుటకు ఆదేశించారు. అలాగే ఈ కార్యక్రమంలో బాగంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం సంబంధించిన పనులను కూడా సమీక్షించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ ప్రవీణ్ కుమార్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి సుమ లత, అనిల్ డి ఆర్ పి,మధుకర్ ప్లాంటేషన్ సూపర్వైజర్ మరియు ఏపీఓ రవి, జే ఈ లు పాల్గొన్నారు.

# వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 4 (నినాదం) :** సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుదటమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన సోషల్ జస్టిస్ డే వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 4,2024 నాడు తెలంగాణ ప్రభుత్వ కేబినెట్ కుల సర్వే నిర్వహణకు,ఎస్సి కుల వర్గీకరణకు అనుకూలంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో శాస్త్రీయంగా కుల సర్వే ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న ఫిబ్రవరి 4వ తేదీ నాడు సోషల్ జస్టిస్ రోజుగా జరుపుకుంటామని అన్నారు. సోషల్ జస్టిస్ రోజు నాడు సమాజంలో రావాల్సిన సామాజిక మార్పుల పై చర్చిస్తామని, ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకొని భవిష్యత్తులో మరింత మెరుగ్గా సోషల్ జస్టిస్ డే నిర్వహిస్తామని అన్నారు. సోషల్ జస్టిస్ డే సందర్భంగా ప్రభుత్వం వివిధ సామాజిక వర్గాలకు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు.సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కట్టుదిట్టమైన కృషి చేయడానికి మరోసారి కంకణ బద్ధులై ముందుకు సాగేలా అధికార యంత్రాంగానికి సోషల్ జస్టిస్ వేడుకలు ప్రేరేపితం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు, అనంతరం జిల్లా అధికారులు తో కలిసి కలెక్టర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగారెడ్డి, కలెక్టరేట్ ఏవో బి.ప్రకాష్ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 04(నినాదం):** సుల్తానాబాద్ మండల, మున్సిపాలిటీ స్థాయిలో రెండు రోజులుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు బుధవారం ఘనంగా ముగిశాయి. తెలంగాణ రా ష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభా గాల్లో అనేక మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ క్రీడా పోటీలను పెద్దపల్లి జిల్లా డివైఎస్ఓ అక్కపాక సు రేష్ పరిశీలించి, క్రీడాకారులను పరిచయం చేసు కుని వారి ప్రదర్శనపై సంతృప్తి వ్యక్తంచేశారు. క్రీడల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, ఆ త్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని ఆయన తెలిపారు.ముగింపు కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాజయ్య, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ము స్త్యాల రవీందర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ, సీఎం కప్ క్రీడా పోటీలు గ్రామీణ ప్రాం తాల యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయ డంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీల ద్వారా యువతను క్రీడల వైపు ప్రోత్సహించి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా తీర్చిదిద్దవచ్చని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ ,సంధ్య, శ్రీ వాణి, వెంకటేష్,ఆసియా బేగం,సత్యం, సతీష్, సంపత్, మధుకర్,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నెల రోజుల వ్యవధిలో 54 కేసుల నమోదు

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**







**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 04.(నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా జనవరి 1వ తేదీన ప్రారంభమైన ఆపరేషన్ స్మైల్ -- శ××, నెల రోజుల వ్యవధిలో నిర్మల్ జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో దిగ్విజయంగా కొనసాగిందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు. దీనికి నోడల్ ఆఫీసర్ గా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఆపరేషన్ స్మైల్ బృందం విస్తృత గాలింపు చర్యల్లో భాగంగా,జిల్లాలో ముఖ్యంగా హోటల్ల యందు,పశువులు కాసే వద్ద, వెల్డింగ్ షాప్ ల వద్ద,నిర్మాణ పనుల నందు, వ్యాపార సముదాయాల నందు పనిచేస్తున్న బాల కార్మికులను గుర్తించారు. జిల్లాలోని బాలబాలికలు పాఠశాలకు బదులు పనిలోకి వెళ్తున్న వారిని గుర్తించి ఆపరేషన్ స్మైల్ బృందం వారిని రెస్క్యూ చేసి మళ్ళీ బడికి వెళ్ళేలా ప్రోత్సహించడం జరిగింది. పెంబి గ్రామంలో గొర్రెల కాపరిగా పనిచేస్తున్న 12 ఏళ్ల బాలుడిని గుర్తించిన స్మైల్ బృందం, తల్లిదండ్రులతో కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. అతనికి స్కూల్ యూనిఫాం, పుస్తకాలు అందజేయడంతో పాటు హాస్టల్ వసతి కల్పించేలా ఏర్పాట్లు చేశారు. భైంసా పట్టణంలో రాయల్ పౌల్ట్రీ అండ్ చికెన్ షాప్ లో బుచర్‌గా పనిచేస్తున్న 11 ఏళ్ల బాలుడను రక్షించి, యజమాని పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. మహారాష్ట్రకు చెందిన 13 ఏళ్ల బాలిక 4వ తరగతి మధ్యలోనే చదువు మానేసి లోకేశ్వరం మండలం రాయపూర్ (కే) సమీపంలోని ఇటుక బట్టీలో 200 ? రోజువారి కూలీగా పనిచేస్తుండగా ఆమెను గుర్తించి, యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలానికి చెందిన 13 ఏళ్ల బాలుడు ?5000 వేతనంతో బాసరలోని గోదావరి ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద గొర్రెల కాపరిగా పనిచేస్తుండగా, స్మైల్ బృందం రెస్క్యూ చేసి యజమాని పై కేసు నమోదు చేసి తల్లిదండ్రులకు అప్పగించారు. 15 ఏళ్ల బాలుడు శ్రీ భవాని బ్యాంగిల్స్ అండ్ జనరల్ స్టోర్‌లో షాప్ కీపర్‌గా పనిచేస్తుండగా, తండ్రి సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి బడికి వెళ్లేలా చేశారు.అదేవిధంగా సోఫీనగర్‌కు చెందిన16 ఏళ్ల బాలుడు 9వ తరగతి మధ్యలోనే చదువు మానేసి ఇంటి నిర్మాణ పనుల్లో పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి తిరిగి పాఠశాలలో చేర్పించారు. బీరవెల్లి గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలుడు తల్లిదండ్రుల బలవంతంతో చదువు మానేసి ఇటుక బట్టీలో పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. వడ్డేపల్లి గ్రామానికి చెందిన 14 ఏళ్ల బాలుడు గొర్రెలు కాస్తూ చదువు మానేయగా, అతడిని ఆపరేషన్ స్మైల్ బృందం పొంకల్ ప్రభుత్వ పాఠశాలలో తిరిగి చేర్పించారు. నిర్మల్ పట్టణంలోని సనా బట్టల షాపులో పనిచేస్తున్న 16 ఏళ్ల బాలికను రక్షించి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి పాఠశాలకు పంపించారు కుబీర్‌కు చెందిన 15 ఏళ్ల బాలుడు కుటుంబ ఆర్థిక ఇబ్బందుల కారణంగా గ్యారేజీలో మెకానిక్‌గా పనిచేస్తుండగా, స్మైల్ బృందం గుర్తించి యజమాని పై కేసు నమోదు చేసి తిరిగి స్కూల్‌లో చేర్పించారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ. బాల కార్మిక వ్యవస్థ నేరమని, పిల్లలను పనుల్లో పెట్టే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల చదువు భవిష్యత్తే సమాజ బాధ్యత అని తెలిపారు. బాల కార్మికులు కనిపిస్తే వెంటనే 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్) లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు నెల రోజుల వ్యవధిలో ఆపరేషన్ స్మైల్ --శ×× బృందం మొత్తం 66 మంది పిల్లల జీవితాలల్లో మార్పును తీసుకొని రావడం జరిగింది. జిల్లాలోని రెండు డివిజన్ లలో కలిపి మొత్తం 66 మంది బాలబాలికలను గుర్తించినట్లు తెలిపారు.అందులో 54 మంది పై కేసు నమోదు చేయగా మిగతా వారికి జరిమానా విధించారు.నిర్మల్ డివిజన్ లో 34 మరియు భైంసా సబ్ డివిజన్ లో 32 మంది బాలబాలికలను రెస్క్యూ చేసి తల్లి తండ్రులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చారు.ఇందులో 61 మంది బాలురు కాగా ఐదుగురు బాలికలు ఉన్నారు. ఈ ఆపరేషన్ స్మైల్ లో, పోలీస్ శాఖ విద్యాశాఖ రెవెన్యూ శాఖ కార్మిక శాఖ బాలల రక్షణ విభాగము అధికారులు భాగమయ్యారని పేర్కొన్నారు.ఈ అధికారుల అందరి సమన్వయంతో జిల్లాలో ఉన్న కార్మికుల గుర్తించి వాళ్ళని బడిలో చేర్పించేందుకు అందరు కృషి చేశారని పేర్కొన్నారు. బాల కార్మిక వ్యవస్థ ప్రోత్సహిస్తున్న వారిపై కేసు నమోదు చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.మళ్ళీ ఎవరైన యజమానులు పిల్లలను పనిలో పెట్టుకుంటే డయల్ 100 లేదా 1098 నంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్ స్మైల్ కి నోడల్ ఆఫీసర్ గా నిర్మల్ జిల్లా అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, డిసిపిఓ మురళి, ఎస్ఐ లు నరేష్, దయాళ్ సింగ్, హనుమండ్లు ,హెడ్ కానిస్టేబుళ్లు పాండు నాయక్, రమేష్, కానిస్టేబుళ్లు రాకేష్, గగన్, చంద్ర శేఖర్, రజిత, లక్ష్మీ, హెల్త్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారు, లేబర్ డిపార్ట్మెంట్, చీ+ూ సభ్యులు, రెండు డివిజన్ లకు చెందిన ఆపరేషన్ స్మైల్ టీం లు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలలో మెడల్స్ ప్రశంస పత్రాలు ప్రధానం చేసి ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్





**నిర్మల్ ప్రతినిధి, (ముధోల్) ఫిబ్రవరి4 (నినాదం):** ముధోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల లో గెలుపొందిన క్రీడాకారులకు ముధోల్ మండల కేంద్రంలోని ు+ూఔ=ూ /జీజ /దీశీఎం క్రీడా ప్రాంగణంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ తదితర వివిధ క్రీడాంశాలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ఎమ్మెల్యే మెడల్స్, షీల్డులు మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, ఆ ప్రతిభను వెలికితీసేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. యువత క్రీడల వైపు ఆసక్తి చూపితే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదుగుతారని పేర్కొన్నారు.క్రీడాకారులు తమ ప్రతిభను మరింత మెరుగుపర్చుకుని రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వం క్రీడాకారులకు అన్ని విధాలా సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు మరియు పెద్ద సంఖ్యలో క్రీడాభిమానులు పాల్గొన్నారు. అనంతరం సంత్ శ్రీ రోహిదాస్ మహారాజ్ గారి జయంతి వేడుకల్లో ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రోహిదాస్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, తెలంగాణ
5 ఫిబ్రవరి 2026

## ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**గుండాల, ఫిబ్రవరి 4 (నినాదం):**
మండల కేంద్రంలో బుధవారం ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు యసారపు వెంకన్న ఆధ్వర్యంలో హమాలి, రైతు కూలీలతో సమావేశం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐ ఎఫ్ టి యు నాయకులు యాసారపు వెంకన్న మాట్లాడుతూ 12 సంవత్సరాల కాలంలో ప్రజా అనుకూల చట్టాలను తేకపోగా ప్రజలు వివిధ పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడమే గొప్ప విజయంగా చెప్పుకుంటుందన్నారు. బిజెపి అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికుల శ్రమదోపిడిని అరికట్టాలని గుండాలలో అమాలి కార్మికుల ఆధ్వర్యంలో గోడపత్రికలు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు గడ్డం నగేష్,మెంతిని నగేష్,తాటి కృష్ణ,చేబోతు రవి,సట్టు ధనరాజ్,గడ్డం లాలయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు చింత నరసయ్య, చిరంజీవి,విజయరాజు తదితరులు పాల్గొన్నారు.


## సాహితీ ఫౌండేషన్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**కరీంనగర్, ఫిబ్రవరి 4(నినాదం)**
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సాహితీ ఫౌండేషన్ ఎన్‌జీఓ ఆధ్వర్యంలో నిర్వహించనున్న క్యాన్సర్ అవగాహన, వైద్య కార్యక్రమం. ప్రారంభ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శాతవాహన విశ్వవిద్యాలయం, కరీంనగర్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. సతీష్ కుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వై కిషోర్ బుధవారం రోజున ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించే అవకాశం ఉందని, అందుకే ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని అన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలు, ఉచిత వైద్య శిబిరాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సాహితీ ఫౌండేషన్ ఎన్‌జీఓ సేవలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సాహితీ ఫౌండేషన్ ప్రతినిధులు రాముల కుమార్, సంతోష్ కుమార్, విశ్వవిద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్యాన్సర్ నివారణ, లక్షణాలు, చికిత్సా విధానాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమం నిరంతరం జరుగు తుంది అని నిర్వాహకులు తెలిపారు.

## పూలే- అంబేద్కర్- సేవారత్న అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం..

**బహుజన సాహిత్య అకాడమీ స్టేట్ కమిటీ మెంబెర్. గద్దల నాగేశ్వరరావు**
**అశ్వాపురం, ఫిబ్రవరి 4 (నినాదం):**



అత్యంత ప్రతిష్టత్మాకమైన మహాత్మా జ్యోతిరావు పూలే, డా. బి. ఆర్. అంబేద్కర్, ఎ. పి. జె. అబ్దుల్ కలాం,సేవా రత్న,సాహిత్య రత్న,ఉత్తమ సర్పంచ్, విద్యారత్న,ఉమెన్ లీడర్ షిప్ అవార్డుల స్వీకరణకు గాను... బహుజన సాహిత్య అకాడమి ( బి ఎస్ ఏ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ వారు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు..ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆంధ్రప్రదేశ్ రాష్టం తిరుపతిలో నిర్వహించే బహుజన సాహిత్య అకాడమి 18 వ నేషనల్ కాన్ఫరెన్స్ లో ఈ అవార్డులను అందజేస్తారు..2026, మార్చి 15 వ తేదీన తిరుపతి లో నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ కు సౌత్ ఇండియాలోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్,కర్ణాటక, కేరళ, తమిళనాడు మరియు పుదుచ్చేరి రాష్ట్రాల నుండి సుమారుగా 600 మంది డెలిగెట్స్ ఈ కాన్ఫరెన్స్ కు హాజరవుతారని తెలియజేసారు.ఒకరోజు పాటు నిర్వహించే ఈ కాన్ఫరెన్స్ లో మార్నింగ్ సెషన్ లో సౌత్ ఇండియాలో ఎస్.సి, ఎస్. టి, బి. సి అండ్ మైనారిటీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చిస్తారు.ఆఫ్టర్ నూన్ సెషన్ లో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడును.ఈ అవార్డులకు ఎస్. సి, ఎస్. టి, బి. సి మరియు మైనారిటీలతో పాటుగా పూలే, అంబేద్కర్ సిద్ధాంత భావజాలంతో పనిచేసే అగ్రకులాల వారు కూడా ధరఖాస్తు చేయవచ్చును,అదే విధంగా ప్రజా ఉద్యమ కారులు,సంఘ సేవకులు, కవులు,రచయితలు, స్వచ్ఛంద సంస్థల వారు ఈ ధరఖాస్తు కు అర్హులు అవుతారు.ఈ బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ ,అవార్డ్స్ సెలక్షన్ స్టేట్ కమిటీ మెంబెర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ గద్దల నాగేశ్వరరావు బాధ్యత నిర్వహిస్తున్నారు.పై అవార్డులకు దరఖాస్తు చేయదలిచిన వారు ఈ నెంబర్స్ నీ 8309134750 సంప్రదించగలరు,గద్దల నాగేశ్వరరావు, బహుజన సాహిత్య అకాడమి స్టేట్ కమిటీ మెంబెర్..

# కాలుష్య కోరల్లో చిక్కిన అప్పల నరసింహపురం

**గ్రామాన్ని మింగేస్తున్న కాలుష్యం**

**అధికారుల ఆదేశాలు పట్టించుకోని ఫ్యాక్టరీలు తమ ప్రాణాలు పట్టవా అంటూ రైతుల ఆగ్రహం..!**







**పాలేరు ఫిబ్రవరి 04 (నినాదం):** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అప్పల నరసింహ పురం గ్రామంలో ఏర్పాటు చేసిన భద్రాద్రి స్పాంజ్ ఐరన్ ఫ్యాక్టరీ, కెమికల్ ఫ్యాక్టరీల నుండి వెలువడుతున్న కాలుష్యం ఆ గ్రామానికి శాపంగా మారింది. ఫ్యాక్టరీల నుండి వెలువడే విషపూరితమైన వ్యర్థాల వలన పచ్చని పంట పొలాలు, స్వచ్ఛమైన గాలి, త్రాగునీరు, పూర్తిగా కలుషితమై గ్రామ ప్రజల జీవనం రోజురోజుకు ప్రమాదకరంగా మారుతుంది. ఫ్యాక్టరీల చుట్టూ ఉన్నమూడు వందల ఎకరాల సాగు భూమి విషపు కోరల్లో చిక్కి విల విల్లాడుతుంది. ఐరన్ ఫ్యాక్టరీ నుండి వెలువడే దట్టమైన పొగ, బూడిద రైతుల పంట పొలాలపై నేరుగా పడుతుండటంతో కాలుష్య తాకిడికి తట్టుకోలేని పంట భూములు సరైన దిగుబడి లేక తెచ్చిన పెట్టుబడి తీర్చలేక రైతులు అప్పుల పాల వుతున్నారు. కెమికల్ ఫ్యాక్టరీ నుండి వెలుపడుతున్న దుర్గంధపు వాసనకు పని చేయటం కష్టంగానున్న వ్యవసాయ కూలీలు రూ.250 రూపాయల కూలీకి గాను రూ.500 రూపాయలు ఇస్తేనే పనికి వొస్తామని రైతులను డిమాండ్ చేస్తున్నారు.గత్యంతరం లేని రైతులు రెట్టింపు కూలిని అందజేసి తమ వ్యవసాయ భూముల్లో కూలీలతో పనులు చేపించుకుంటున్నారు. కెమికల్ ఫ్యాక్టరీ విష వ్యర్థాలతో కలుషితమైన నీటిని తాగుతున్న గ్రామస్తులు వాంతులు, విరోచనాలు చేసుకుంటున్నారు. ఫ్యాక్టరీల నుండి వెలువడుతున్న విషపూరిత వాయువులను పీల్చుతున్న గ్రామస్తులు శ్వాసకోశ సంబంధితమైన రోగాలతో బాధపడుతు న్నారు. ఎన్ని పోరాటాలు చేసినా అధికారుల స్పందన శూన్యమని.ఇక తమకు చావే శరణ్యమని రైతులు, తమ గ్రామానికి శాపంగా మారిన ఐరన్, కెమికల్ ఫ్యాక్టరీలను మూసివేయాలంటూ సంవత్సర క్రితం రైతులు పోరాటాన్ని ప్రారంభించారు. గత ఖమ్మం కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ ను ప్రజావాణిలో కలిసి రైతులు ఫిర్యాదు చేశారు. స్పందించిన కలెక్టర్ గ్రామాన్ని సందర్శించాలంటూ అధికారులను ఆదేశించారు. ఆదేశాల మేరకు అప్పటి ఎమ్మార్వో మాణిక్యరావు, వ్యవసాయ అధికారి రాధ ఫిబ్రవరి 17, 2025 న అప్పలనరసింహపురం గ్రామాన్ని సందర్శించి ఐరన్, కెమికల్ ఫ్యాక్టరీల నుండి వెలువడే విషపూరితమైన వాయువుల వలన తీవ్ర కాలుష్యం ఏర్పడుతున్నమాట వాస్తవమని అధికారులు మీడియా ముఖంగా నిగ్గు తెల్చారు. వ్యవసాయ పంట పొలాలను పరిశీలించి ఐరన్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న పొగ, బూడిద వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ విషయాన్ని పై అధికారులకు నివేదిస్తామని వివరించారు. అయినా ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ఫ్యాక్టరీ నుంచి తీవ్ర కాలుష్యం వెలువడుతుందని హైదరాబాద్ కాలుష్య నియంత్రణ మండలికి ఐదుగురు రైతులు వెళ్లి ఫిర్యాదు చేశారు.

**స్పందించిన పొల్యూషన్ బోర్డు**

నివేదిక అందజేయాలని కొత్తగూడెం పొల్యూషన్ బోర్డ్ కంట్రోలర్ రవీంద్ర నాయక్ ను ఆదేశించింది. గ్రామాన్ని సందర్శించిన పొల్యూషన్ బోర్డ్ అధికారు లు తీవ్ర కాలుష్యం వెలువడుతుందని నివారణకై తగు చర్యలు చేపట్టాలని ఐరన్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసింది. పొల్యూషన్ బోర్డ్ ఆదేశాల మేరకు తూతూ మంత్రంగా చర్యలు చేపట్టిన ఐరన్ ఫ్యాక్టరీ బోర్డు ఆదేశాలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా ఫ్యాక్టరీలు వ్యవహరిస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు.

**ప్రజా ఉద్యమానికి సిద్ధమవుతున్న రైతులు**

రెవిన్యూ మంత్రి పోగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి రైతులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి అధికారులను చర్యలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ రైతులు ఆశించిన ఫలితం పూర్తిస్థాయిలో దక్కలేదు. వందల కోట్లకు పడగలెత్తిన ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తామేమి చేయ లేకపోతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు.. ప్రజా ఉద్యమానికి రూపు కల్పన చేసి తమ గ్రామాన్ని వ్యవసాయ భూములను కాలుష్య బారినుండి తామే కాపాడుకుంటామని అవసరమైతే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు.

# బీఆర్ఎస్‌లో చేరికలు

**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం)**
మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అలియాబాద్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా లాల్ గాడి మలక్ పేట వార్డు నెంబర్-5 కు చెందిన చాట్లపల్లి సంపత్ కో ఆప్షన్ మెంబర్ ఎమ్మెల్యే నాయకత్వం, అభివృద్ధి, దృక్పథానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీని వీడి బుధవారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో చాట్లపల్లి సంపత్ కు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చీదు శ్రీనివాస్ రెడ్డి, రావుల అంజయ్య, రేగటి



శివకుమార్ గౌడ్, వంగ వెంకట్ రెడ్డి, సుమన్ గౌడ్, గణేష్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శివ స్వాములు నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న జెకె శేకర్ యాదవ్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ శివ మాల ధారణ వేసిన స్వాములు లెనిన్ నగర్‌లో ఏర్పాటు చేసిన శివ పూజలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బిజెపి నేత జెకె శేఖర్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో 41 రోజులు దీక్ష చేస్తూ స్వామివారి పూజ చేస్తున్న శివ భక్తులు కోరుకున్నది కొంగు బంగారం కావాలని, వారి వారి రంగాల్లో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శివ భక్తులు శ్రీనివాస్ యాదవ్, నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి మేకల సురేష్ రెడ్డి, సిద్ధిరాం రెడ్డి, వేణు, శివ భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.



# శ్రీ వేణుగోపాల స్వామి జాతరలో పాల్గొన్న బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం)**
కుత్బుల్లాపూర్ గ్రామంలో వెలిసిన అతి పురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో నిర్వహించిన జాతర ఉత్సవాలకు టిఆర్ఎస్ ఎల్పి విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతరలు దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి నిర్వహించే పవిత్ర ఉత్సవాలన్నారు. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు అందించే గొప్ప ఉత్సవాలని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, ఆధ్యాత్మికతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలతో కలసి ప్రత్యేక పూజల్లో పాల్గొని, స్వామివారి ఆశీస్సులు పొందారు, అలాగే గ్రామాభివృద్ధితో పాటు సంప్రదాయాలను కాపాడటమే తమ లక్ష్యమని వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త



ఇంద్రసింగ్ ఠాకూర్, శ్రీరాములు గౌడ్, నల్ల లింగం గౌడ్, బలవంత రెడ్డి పటేల్, సామల నరసింహ రెడ్డి, పెద్ది మల్లేష్, మురళి గౌడ్, నార్లకంటి నాగేష్, బిక్షపతి గౌడ్, నరహరి, కె. ఎం. ప్రకాష్ గౌడ్, నార్లకంటి శ్యామ్, ఆటో బలరాం, కుంట వేణు, డివిజన్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, 130 డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి

**కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం) :** అల్వాల్ డివిజన్ లోని ప్రతి కాలనీ మౌలిక సదుపాయాలను కల్పించి ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని కృష్ణ ప్రసాద్ కాలనీ లో డ్రైనేజీ పైప్ లైన్ పనులను అధికారులతోకలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 10 ఏళ్ళుగా కాలంలో డివిజన్ ఎంతో అభివృద్ధి దిశగా నడిపించేందుకు కృషి చేశానని. ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చోరువతో అభివృద్ధి పనులు పూర్తి చేసుకోగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్ అధికారులు శేఖర్, అశోక్, కాలనీవాసులు పాల్గొన్నారు

# బీజేపీ జాతీయ అధ్యక్షుడికి ఘన స్వాగతం



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం)**
భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా తెలంగాణ రాష్ట్రానికి బుధవారం మహాభూబ్ నగర్ లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్స్ లో మున్సిపల్ ఎన్నికల విజయ శంఖారావాన్నీ పూరించడానికి, విజయ సంకల్ప సమ్మేళనం సభ కు వస్తున్న నితిన్ నబీన్ ను శంషాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో బీజేపీ కార్పొరేటర్ లు క్యానం రాజ్యలక్ష్మి, కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి లు బీజేపీ నాయకులతో కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, ఆనంద్, శ్రీనివాస్, ఓం ప్రకాష్, ఆదిత్య, సాయి సురేష్, భరత్ యాదవ్, గోపాల్, సోమనాద్ చారీ, వెంకటేష్, సాయిరాం, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం

### ఓటర్ల వివరాలు వెల్లడించిన ఈఆర్ఓ శంకర్ సింగ్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం) :** కుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియజకవర్గంలో బుధవారం అన్నీ రాజకీయ పార్టీ పతినిధులోతో ఈఆర్వో శంకర్ సింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాగంగా ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) 2026 రాజూవషెఖ్తుశ్రీ ×త్వఅంఅజవ =వజఅంఅశీఅ) 2026 గురించి వివరించారు. 045 కుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియజకవర్గంలో మొత్తం ఓటర్లు 7,47,787 ఉన్నారని వారిలో పురుషులు ఓటర్లు 3,88,825, మహిళా ఓటర్లు 3,58,797 ఉన్నట్లు పేర్కొన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 165 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో డి. శంకర్ సింగ్,, 045 కుత్బుల్లాపూర్ అస్సెంబ్లీ నియజకవర్గం, ప్రమీల ఏ ఈ ఆర్ ఓ , గాజులరామారం, కె. సునీత ఏ ఈ ఆర్ ఓ జీడిమెట్ల, దిండిగల్, బాచుపల్లి, కొంపల్లి ఏ ఈ ఆర్ ఓ లు పాల్గొన్నారు. వీరితోపాటు ఆర్. గిరిబాబు, ఎలెక్షన్ సూపరింటెండెంట్ తోపాటు ఎన్నికలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

### కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ శ్రీ బాలాజీ లేఅవుట్‌లో ఉన్న ప్రిస్టీన్ ప్లేస్ అపార్ట్‌మెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ ప్రత్యేక సమావేశంలో స్థానిక సమస్యలు, అపార్ట్‌మెంట్ అభివృద్ధి పనులపై నివాసితులతో చర్చించి, వాటిని త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో రావుల పృద్వి, పాపాన్ని కృష్ణ, మంజునాథ్ పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్



**కాప్రా, ఫిబ్రవరి 4 (నినాదం) :** నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని హెచ్ బీ కాలనీ ఫేజ్-1 ఓం శాంతి బిల్డింగ్ గల్లీలో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి మరియు డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్ రావు, కాలనీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, గోవింద రెడ్డి, చారి, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు నిబంధనల మేరకు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలి

### జిల్లా ఎన్నికల పరిశీలకులు రవి



**వికారాబాద్, ఫిబ్రవరి 4(నినాదం):** ఎన్నికలు సామరస్యంగా పారదర్శకంగా నిర్వహించేలా సహకరించాలని జిల్లా ఎన్నికల పరిశీలకులు జి. రవి అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ బరిలో పాల్గొంటున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళి , ప్రచార సరళి, వివిధ అనుమతులు, ఎన్నికల్లో అభ్యర్థులు ఖర్చు చేస్తున్న వివరాల సమర్పణ తదితర అంశాలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎన్నికల పరిశీలకులు జి.రవి పాల్గొని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఎన్నికల బరిలోకి దిగారని, ప్రతి ఒక్కరు స్నేహపూర్వకంగా ఎన్నికల నిర్వహించుకునేలా అందరి సహకారం అవసరం అన్నారు. అభ్యర్థులు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించుకునేందుకు అదేవిధంగా మైకుల వినియోగానికి కూడా ముందస్తుగానే అనుమతులు పొందాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ప్రార్థన స్థలాల్లో ప్రచారం చేయకూడదని, వ్యక్తిత్వాన్ని అవమానపరిచే విధంగా ప్రచారాలు నిర్వహించకూడదని ఆయన అభ్యర్థులకు సూచించారు. రాజకీయ పార్టీలతోపాటు స్వతంత్రంగా పోటీచేసే అభ్యర్థులకు కూడా అన్ని నిబంధనలను వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి వార్డులో ఓటర్లందరికి బూతు స్థాయి అధికారుల ద్వారా ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు వెళ్లే క్రమంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన 17 గుర్తింపు కార్డుల్లో ఏదేని ఒక కార్డును పోలింగ్ కేంద్రాలకు తీసుకువచ్చేలా అభ్యర్థులు ప్రచార కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు తెలియజేయాలని ఆయన తెలిపారు. పోలింగ్ కు 48 గంటల ముందుగానే ప్రచారాలు పూర్తి చేసుకోవాలని ఆయన అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయిన 45 రోజుల లోపు ఎన్నికల్లో ఖర్చు చేసిన పూర్తి వివరాలను సమర్పించాలని లేనిపక్షంలో గెలిచిన అభ్యర్థుల ఎన్నికను రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని అభ్యర్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ విక్రం సింహారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## కేబుల్ టీవీ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ వచ్చే వరకు పోరాటం ఆగదు

### ఆస్కాని మారుతి సాగర్



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** కేబుల్ టీవీ ఛానళ్లలో పనిచేస్తున్న రిపోర్టర్లకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసే వరకు తమ యూనియన్ పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియుడబ్ల్యూజే 143) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ స్పష్టం చేశారు. బుధవారం సూరారం ప్రెస్ క్లబ్ భవనంలో కుత్బుల్లాపూర్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. కుత్బుల్లాపూర్ అధ్యక్షులు సుగ్రీవుడు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మారుతి సాగర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో జర్నలిస్టుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 23 వేల మందికి అక్రిడిటేషన్లు ఇప్పించగలిగామని ఆయన గుర్తు చేశారు. 103 జీవో వచ్చినప్పటికీ కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని, వారికి న్యాయం జరిగే వరకు యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుత్బుల్లాపూర్ పరిధిలో ఎన్ని యూనియన్లు ఉన్నప్పటికీ, ప్రెస్ క్లబ్ భవనం అనేది జర్నలిస్టులందరి ఉమ్మడి ఆస్తి అని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ పనులను త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు వర్తించేలా, మెరుగైన వైద్య సదుపాయాలు అందేలా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు శివాజ్, ఉద్దండాపురం వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోలెపాక వెంకట్, కుత్బుల్లాపూర్ మాజీ అధ్యక్షులు సుధీర్ మంకాల, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాధవ రెడ్డి, కోశాధికారి ఎర్రోళ్ల బాబు, సందీప్, శివ, టెంజు కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, కో-కన్వీనర్ ఉదయ్‌తో పాటు పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో భారీ ఫ్లాగ్ మార్చ్



**వికారాబాద్, ఫిబ్రవరి 4(నినాదం):** వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపిఎస్ ఆదేశాల మేరకు మునిసిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా నిష్పక్షపాతంగా నిర్వహించాలనే లక్ష్యంతో వికారాబాద్ పట్టణంలో వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులుమంగళవారం భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు, సమస్యాత్మక ప్రాంతాలు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల మీదుగా ఫ్లాగ్ మార్చ్ కొనసాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ ఎన్ శ్రీనివాస్ రెడ్డి, టౌన్ ఇన్స్పెక్టర్ కె రఘు కుమార్ మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలు చేసినా, అసాంఘిక శక్తులు తలదూర్చినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పట్టణంలోని సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడు 24గంటలు అందుబాటులో ఉంటుందని, ప్రజల రక్షణే తమ ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు విజయవంతం అయ్యేలా సహకరించాలని ప్రజలకు తెలియజేయడం జరిగింది.
ఈ ఫ్లాగ్ మార్చ్‌లో వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, ఏ ఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

### కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్



**అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం):** అభివృద్ధి పనుల నాణ్యత విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదని కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ పేర్కొన్నారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ ధర్మారెడ్డి కాలనీ లో అంతర్గత సీసీ రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు ధర్మారెడ్డి కాలనీ లో 14 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించామని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ మా కాలనీ లో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసిన చేసిన మైనంపల్లి హనుమంతరావు కు కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వీరేందర్ రావు, జనరల్ సెక్రెటరీ సూర్య, శ్రీధర్,శాస్త్రి, ప్రభాకర్ రెడ్డి, రాజేందర్ యాదవ్,భాస్కర లక్ష్మీ, రమాదేవి,రాధిక,అంజన,సునీత,శ్యామల, సీతా రామ్, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,లడ్డు, శ్రీనివాస్ గౌడ్, దిడ్ల స్వామి,వెంకటేశ్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ భవన్‌లో ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయవద్దు



**అల్వాల్, ఫిబ్రవరి 4 (నినాదం):** వెంకటాపురం కొత్త బస్తి లోని అంబేద్కర్ భవన్ లో ప్రభుత్వ ఆసుపత్రి నీ ఏర్పాటుకు నిరసనంగా అంబేద్కర్ భవనం ముందు నిరసన దీక్ష చేపట్టారు. అంబేద్కర్ అసోసియేషన్ మరియు తమిళ్ సంఘం వారు కలిసి ఆవేదన నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ భవన్ చిన్న మధ్యతరగతి కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని, చిన్నచిన్న ఫంక్షన్లకు అందుబాటులోఉండి, పేద మధ్య తరగతి ప్రజలకు అండగా నిలుస్తున్న నేపథ్యంలో ఈ దీక్షను చేపట్టామని వారు తెలిపారు .ఆస్పత్రి వద్దు కమ్యూనిటీ హాల్ ముద్దు .అనే నినాదాలతో కమ్యూనిటీ హాల్ గా కొనసాగించాలని ప్లే కార్డ్స్ తో దీక్ష చేపట్టారు. అల్వాల్ డిప్యూటీ కమిషనర్ భోగేశ్వర్లు అక్కడి చేరుకొని పరిస్థితులను ఆరా తీశారు. పై అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని డిసి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్ కుమార్ ,ఎం రమేష్ ,రాజు ,నిమ్మ కృష్ణారెడ్డి, శరన్ గిరి, ప్రేమ్ కుమార్, రామానుజన్, సురేష్, సెల్వ రాజు, సెంథిల్ కుమార్ ,శేఖర్, ఫ్రాన్సిస్, మునిరాజు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌ల కోసం సహాయాన్ని అందించండి





### అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి

**మేడ్చల్ మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** జిల్లాలోని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10వ తరగతి విద్యార్థుల ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్ లు అందించేందుకు అవసరమైన కుల, ధృవీకరణ పత్రాల నమోదు విషయంలో ప్రభుత్వ, ప్రైవేటల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాటు చేసిన సమావేశానికి జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఈఓ విజయ కుమారి, ఎల్డిఎం శివ ప్రసాద్ లతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు కోసం ఎస్సీ విద్యార్థులకు కుల, ఆదాయ ధృవీకరణలు వెంటనే జారీ చేయాలని తహాసీల్దార్లను ఆదేశించారు.ఈ ప్రక్రియలో నమోదు నుండి జారీ వరకు విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, అదే విధంగా సంబంధిత తహాసీల్దార్లతో సంప్రదించి ధృవపత్రాల జారీలో జాప్యం జరుగకుండా చూడాలని తెలిపారు. విద్యార్థులకు బ్యాంకు అకౌంట్, పోస్టల్ అకౌంట్ తెరిపించడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ముందుగా జాప్యంలేకుండా స్థానిక విద్యార్థుల కుల, ఆదాయ ధృవీకరణలు పెండింగ్ లో లేకుండా చూడాలని అదేశించారు. పోస్టాఫీస్ లో 10 సంవత్సరాలు నిండిన విద్యార్థుల పేరు మీద వంద రూపాలయలతో అకౌంట్ ఓపెన్ చేసి స్కాలర్ షిప్ కొరకు అకౌంట్ వివరాలు అనుసంధానం చేయాలని, ఈ అకౌంట్ తెరవడానికి ఆధార్, ఫోన్ నంబరు ఉంటే చాలని వివరించారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలల్లో ని షెడ్యూల్డ్ కులాల కు చెందిన 9, 10 వతరగతి విద్యార్థులు అర్హులు మరియు కుటుంబ ఆదాయంరూ. 2.5 లక్షల లోపు ఉండాలాన్నారు. ఆధార్, కుల, ఆదాయ ధృవీకరణలతో పాటు బోనఫైడ్, పాస్ పోర్టు సైజ్ ఫోటో బ్యాంక్ అకౌంట్/ పోస్టల్ అకౌంట్ కలిగి ఉన్న విద్యార్థులుఈ పాస్ వెబ్ సైట్ https://www.tgepass.cgg.gov.in నందు ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయుల సందేహాలకు అదనపు కలెక్టర్ సలహాలు, సూచనలు అందించారు.

## డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కార్పొరేటర్ శంకుస్థాపన



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** మల్కాజిగిరి డివిజన్ లోని బలరాం నగర్ కాలనీలో 83 లక్షల రూపాయల వ్యయం తో బుధవారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ జిహెచ్ఎంసి అధికారులు, స్థానికులతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. బలరాం నగర్ కాలనీలో ఉన్నటువంటి అంతర్గత సిసి రోడ్లకు దాదాపు 48 లక్షల రూపాయలు, డాక్టర్ రమేష్ రెడ్డి చిల్డ్రన్స్ హాస్పిటల్ వద్ద నున్న మెయిన్ రోడ్డుకు 35 లక్షల రూపాయలతో పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బలరాం నగర్ లో అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, త్వరలో మరిన్ని కోట్ల రూపాయలతో మురునీటి నివారణకు పనులు చేపట్టనున్నామని తెలిపారు. డివిజన్ లో పలు సిసి రోడ్లు, భూగర్భ డ్రైనేజి లు, నాలా కు సంబందిత పనులను చేపట్టినందుకు స్థానిక కాలనీ వాసులు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రానికి మొదటిసారిగా రానున్న జాతీయ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నితిన్ నబిన్ కి స్వాగతం పలకడానికి కార్పొరేటర్ శ్రవణ్ బీజేపీ నాయకులతో కలిసి శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కి ర్యాలీగా బయలుదేరి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఏ. ఈ నవీన్, రమేష్, సూరజ్ సింగ్, రామ్ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ సింగ్, కిషోర్ సింగ్, వెంకట్రావు, సతీష్ కుమార్, అద్వాయిట్ కుమార్, నందు యాదవ్, మాధవ్, ప్రభు గుప్తా, ఉదయ్, ధనుంజయ్, జంగిత్ యాదవ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** సామాజిక న్యాయ(సోషల్ జస్టిస్ డే) దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని ప్రభుత్వ బీసీ కళాశాల వసతి గృహాల్లో బుధవారం పలు కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో సామాజిక న్యాయం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థులతో వ్యాసరచన పోటీలు వకృత్వ పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ విద్యార్థుల్లో సామాజిక సమానత్వం న్యాయం సాధికారికత తదితర అంశాలను వివరిస్తూ విద్యార్థుల్లో సామాజిక సమానత్వం సాధికారికత సమన్యాయం ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ హత్య కేసును 24 గంటల్లో ఛేదించిన పోలీసులు

### వివరాలు వెల్లడించిన ఏసిపి శంకర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం) :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన వృద్ధ మహిళ హత్య కేసును 24 గంటల్లో ఛేదించినట్లు మేడ్చల్ డివిజన్ ఏసీపీ సీ.హెచ్. శంకర్ రెడ్డి బుధవారం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో తెలిపారు. దుండిగల్ లోని చర్చి గాగిలాపూర్‌కు చెందిన చిన్నబత్తిని సుశీలమ్మ (85) అనే వృద్ధ మహిళ ఒంటరిగా నివాసం ఉంటుందని తెలిపారు. గతంలో నిందితురాలు పి. కవిత (36), అదే గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, మృతురాలి వద్ద 15 రోజుల పాటు మేస్త్రీ పని చేసినట్లు వెల్లడించారు. 2026 ఫిబ్రవరి 2వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో సుశీలమ్మ ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు కవిత సుత్తెతో తలపై మోది హత్య చేసింది. అనంతరం సుశీలమ్మ వద్ద ఉన్న బంగారు చెవి కమ్మలు, చేతి వేలి ఉంగరాన్ని దొంగిలించి పరారైనట్లు ఏసీపీ వివరించారు. సాంకేతిక ఆధారాలతో నిందితురాలిని గుర్తించి, ఈ నెల 3వ తేదీన రాత్రి 9:30 గంటలకు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నిందితురాలి వద్ద నుంచి ఒక జత బంగారు చెవికమ్మలు, ఒక బంగారు ఉంగరాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. దుండిగల్ పోలీస్, సీసీఎస్, ఎస్ఓటీ పోలీసులు బృందాలు గా ఏర్పడి కేసును ఛేదించాయని చెప్పారు. ఈ కేసు దర్యాప్తు లో కీలకంగా మారిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసిన చర్చి గాగిలాపూర్‌కు చెందిన శ్రీకర్ రెడ్డి ని సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ కేసును మేడ్చల్ ఏసీపీ సీ.హెచ్. శంకర్ రెడ్డి పర్యవేక్షణలో దుండిగల్ పోలీస్, సీసీఎస్, ఎస్ఓటీ బృందాలు తక్కువ సమయంలో ఛేదించారు. ఈ దర్యాప్తులో సీసీఎస్ ఏసీపీ వై. నాగేశ్వరరావు, పీ. సతీష్ (దుండిగల్ ఇన్‌స్పెక్టర్), ఎం. బాలరెడ్డి (దుండిగల్ డీఐ), పీ. దాలి నాయుడు (మేడ్చల్ సీసీఎస్ ఎస్ఐ), టి. శంకర్ (మేడ్చల్ సీసీఎస్ ఎస్ఐ), డీఎన్ ఈశ్వర్ (దుండిగల్ ఎస్ఐ) తదితర క్రైమ్ సిబ్బంది సమష్టిగా దర్యాప్తు చేశారు.

## కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

### 15 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎస్ఈ



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 4 (నినాదం) :** కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో రంగారెడ్డి రేంజ్ యాంటీ కరప్షన్ బ్యూరో (ఎసిబి) డి.ఎస్.పి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బుధవారం సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి తమ కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా 15 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. ఏసీబీ డిఎస్పి వివరాల ప్రకారం కూకట్ పల్లి జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెండెంట్ ఇంజనీర్ చిన్నారెడ్డి ఓ కాంట్రాక్టర్ వద్ద 40 లక్షల డిమాండ్ చేశారు. సదరు కాంట్రాక్టర్ గత సంవత్సరం కు పైగా అల్వాల్, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్ల పరిధిలో చెరువులు క్లీన్ చేయడం, మెయింటెనెన్స్ పనులు నిర్వహిస్తున్నారు. ఇందుకుగాను 1.40 కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్లో ఉన్నాయి. ఈ బిల్లులు ఇచ్చేందుకుగాను చిన్నారెడ్డి మొదట 40 లక్షల డిమాండ్ చేశారు. తదనంతరం చర్చల తర్వాత 30 లక్షలకు అంగీకరించారు. ఇందులో భాగంగా మొదటి విడతగా 15 లక్షలు ఇచ్చేందుకు బుధవారం ఒప్పందం కుదుర్చుకున్నారు. బిల్లులు పూర్తిగా అందిన తర్వాత మరో 15 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇదే విషయమై సదరు కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను సంప్రదించారు. అనుకున్న మేరకు బుధవారం 15 లక్షల రూపాయలు సూపరింటెండెంట్ ఇంజనీర్ తన కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ కుమార్ ద్వారా తీసుకున్నారు. దీంతో ఏసీబీ అధికారులు సదరు అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు అప్పుడు, ఇప్పటికీ అతని ఆస్తులు ఏ మేరకు పెరిగాయి అనేదానికైనా కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. పెండింగ్ బిల్లులు చెల్లింపు కోసం కానీ ఇతర బిల్లుల కోసం ఎవరైనా ప్రభుత్వ అధికారి లంచం డిమాండ్ చేస్తే తమను సంప్రదించాలని ఏసీబీ డిఎస్పి ఆనంద్ కుమార్ తెలిపారు. లంచం తీసుకున్న అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## బ్రాహ్మణ యువజన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 4 (నినాదం):** బ్రాహ్మణ సేవా వాహిని యూత్ విభాగం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన (ఆదివారం) మల్కాజిగిరి లోని పద్మావతి ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బ్రాహ్మణ యువజన మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను బుధవారం గౌతమ్ నగర్ డివిజన్ హనుమాన్‌పేటలోని బ్రాహ్మణ సేవా వాహిని కార్యాలయంలో బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు రఘు కిరణాచార్యులు, కమిటి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘు కిరణాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ యువత ముందుకు వచ్చి ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. బ్రాహ్మణులకు ఉద్యోగ, విద్యా భద్రత వంటి కీలక అంశాలపై మహాసభలో విస్తృతంగా చర్చించాలని, బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ పథకాలు నిరంతరంగా కొనసాగాలన్న ఉద్దేశంతో ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించేందుకు సంతకాల సేకరణ కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని, ఈ మహాసభకు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో యువతీ, యువకులు హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు రఘు కిరణాచార్యులు, సీతారామశాస్త్రి, సందీప్ శర్మ, మధుసూదన్, జగన్నాథ్ దేశ్పాండే, ఉమా, ప్రభా, పావని, లక్ష్మీనరసింహాంబ, వసుంధర, కళ్యాణి, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు...

## అధికారులు సమన్వయంతో పని చేయాలి
### కలెక్టర్ రాహుల్ శర్మ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ నెల 8న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా బుధవారం కోటంచలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జిల్లా ఎస్పీ సంకీర్త్ తో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, పూజారులు సంప్రదాయ ఆలయ మర్యాదలతో వడివట్టం కట్టి ఘన స్వాగతం పలికారు. అనంతరం దేవాలయ పరిసరాల్లో సీఎం పర్యటనకు సంబంధించి భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, పారిశుద్ధ్యం, త్రాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఎం పర్యటన సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని





ఆదేశించారు. ప్రతి సెక్టార్ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామని తెలిపారు. దేవాలయాన్ని సుందరంగా అలంకరించాలని, పటిష్టమైన బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు పారిశుద్ధ్య సిబ్బందిని నియమించి ముమ్మరంగా శుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని, విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా అందించాలన్నారు. ఎస్పీ సంకీర్త్ మాట్లాడుతూ సీఎం పర్యటన దృష్ట్యా నాలుగు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా దారి సూచించే సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.

సీఎం పర్యటనలో భాగంగా హెలిప్యాడ్ ఏర్పాటు స్థలాన్ని జిల్లా కలెక్టర్, ఎస్పీ ముందుగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, విద్యుత్తు శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఆర్ అండ్ బి ఈఈ రమేష్, ఆర్డబ్ల్యుఎస్ ఈ శ్వేత, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, ఆలయ ఈఓ మహేష్, తహసీల్దార్ శ్వేత, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, ఎంపిఓ రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ నియమావళి ఉల్లంఘించిన 18 మందిపై కేసు నమోదు

**కోదాడ, ఫిబ్రవరి 4(నినాదం):** కోదాడలోని కొమరబండ గ్రామంలో 11వ వార్డు ఎలా ఏకగ్రీవం చేస్తారని ఎన్నికల నియమాలను ఉల్లంఘించి రాస్తారోకో నిర్వహించిన కొమరబండ గ్రామానికి చెందిన 18 మందిపై ఎలక్షన్ కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి తెలిపారు. ఎలక్షన్స్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన అల్లలు సృష్టించిన గొడవోలు పడిన వాట్సాప్ గ్రూపులలో రెచ్చగొట్టే విధంగా స్టేటస్ లో పెట్టిన అటువంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## కెమికల్ సేవించిన వ్యక్తి మృతి



**మునుగోడు, ఫిబ్రవరి 4 (నినాదం):** వాటర్ బాటిల్ అనుకొని కెమికల్ సేవించి వ్యక్తి మృతి చెందిన సంఘటన మునుగోడు నియోజకవర్గ యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, చౌటుప్పల్ మండలం కైతాపురం గ్రామానికి చెందిన గుడ్డేటి రవి (42) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు కెమికల్ సేవించి మృతి చెందడం జరిగింది. అతను ఖాళీ సమయంలో మండలంలోని ఎల్లగిరి గ్రామంలో రాత్రి సమయంలో కోళ్ల ఫారం షెడ్డులో విధులు నిర్వహించేవాడు. బుధవారం తెల్లవారుజామున నిద్రలేచి వాటర్ బాటిల్ అనుకోని సర్మోలిన్ అనే కెమికల్ ద్రవణాని సేవించాడు. సేవించిన కొద్దిసేపటి తర్వాత తీవ్ర కడుపు నొప్పి మరియు మంటగా ఉందని అక్కడ సిబ్బందితో చెప్పగా వారు వెంటనే చౌటుప్పల్ ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఉస్మానియా హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. ఈ ఘటనపై మృతుడి అన్న కొడుకు గుడ్ నైట్ లవ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై కృష్ణ మాల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు పాటించాలి

## ఆర్డీవో శ్రీనివాసులు

**కోదాడ/ హుజూర్నగర్ (నినాదం):** మున్సిపల్ ఎన్నికలలో పోటీలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలని ఆర్డీఓ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు మునిసిపల్ ఎన్నికల్లో భాగంగా అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాసులు మాట్లాడుతూ... ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అభ్యర్థులు సహకరించాలని తెలిపారు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా, ప్రచారం నిర్వహించుకోవాలని సూచిం..చారు. అభ్యర్థులు ఎన్నికలకు సంబంధించిన ఖర్చులను తమ లావాదేవీలను నూతనంగా తీసుకుంటా బ్యాంకు ఎకౌంటు ద్వారా జరపాలని తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే విధంగా మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బండ




కవిత, సీఐ,చరమందరాజు, కమిషనర్ శ్రీనివాస్, ఎస్.ఐ బండి మోహన్, డిస్టిక్ మాస్టర్ ట్రైనర్ చందా శ్రీనివాస రావు, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం..

- తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మేడారం, (నినాదం):** గత వారం రోజుల క్రితం మేడారంలో జరిగిన శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా బుధవారం తిరుగువారం కావడంతో వన దేవతల సన్నిధి భక్త జనసందోహంతో కోలాహలంగా మారింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదటగా జంపన్న వాగులో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప



దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.

## ఘనంగా నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ప్రారంభం



**చింతపల్లి, ఫిబ్రవరి 4 (నినాదం):** మండలంలోని కుర్మేడ్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దేవరకొండ నియోజకవర్గ స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ ను బుధవారం ఘనంగా ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నమ్మ లాలయ్య,మండల విద్యాధికారి అంజయ్య , స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అనంత రెడ్డి , వింజమూరు జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహ రావు , జడ్.పి.హెచ్.ఎస్ కుర్మపల్లి ప్రధానోపాధ్యాయులు పద్మాచారి , ఉప సర్పంచ్ అనంత పవన్ , మాజీ ఎంపీటీసీలు కుంభం శ్వేతా శ్రీశైలం , ఉప్పు శ్రీశైలం , నియోజకవర్గంలోని 8 మండలాలకు చెందిన క్రీడాకారులు ఖో-ఖో, వాలీబాల్, కబడ్డీ క్రీడాంశాల్లో ఉత్సాహంగా పాల్గొనగా, పి డి.లు జే.చంద్రయ్య, ఐ .జయమ్మ, సి. హెచ్.ఎల్లయ్య, ఎండి.తస్లీమ్, ఎన్. రంగా నాయక్, ఆవుల శ్రీనివాస్, పి. ఇద్దయ్య, ఎండి.రెహానా, రవీందర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, సైదులు , తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన, అక్షరాభ్యాసం



**మహదేవపూర్ ఫిబ్రవరి 4, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం ఎడపల్లి అంగన్వాడి 1,2 సెంటర్లలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మోతే నీలరాని, సిడిపిఓ రాధికలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లకు ప్రతి ఒక్కరు చిన్నారులను పంపించాలని సెంటర్లలో అందించే పౌష్టికాహారం ద్వారా పిల్లల్లో పౌష్టికాహార లోపాన్ని తగ్గించవచ్చని వివరించారు. సిడిపిఓ రాధిక మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో అందిస్తున్న పాలు, గ్రుడ్లు, బాలామృతం వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు స్పందన, హిమబిందు, అంగన్వాడి టీచర్లు జ్యోతి, లక్ష్మి తో పాటు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాల్గొన్నారు.

## అదృశ్యమైన విద్యార్థినిని కుటుంబసభ్యులకు అప్పగింత



**కమలాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** మండల కేంద్రంలోని కాసింపల్లి గ్రామానికి చెందిన ఎస్ డి హెలీ కుమారుడు ఎస్ డి సాజీద్ (14)స్థానిక ఎం.జె.పి గురుకుల పాఠశాలలో చదువుతున్నాడు. విద్యార్థి అదృశ్యమైన విషయం గుర్తించి ఎక్కడ వెతికిన దొరకక పోవడంతో ,ఎంజేపీ పాఠశాల ప్రిన్సిపాల్ పిర్యాదు మేరకు సమాచారం అందుకున్న పోలీసులు కమలాపూర్ ఇన్స్పెక్టర్ నవీన్ ఆదేశాలతో ఎస్ఐ మధు, కానిస్టేబుళ్లు ప్రమోద్, సాంబమూర్తి లు ఆధునిక సాంకేతికతను వినియోగించి బుధవారం ఉదయం అదృశ్యం అయిన విద్యార్థి సాజిద్ ను మధ్యాహ్నం వరకు గుర్తించి సురక్షితంగా కాశింపల్లె లోని అతని తల్లిదండ్రులకు వారి నివాసంలో అప్పగించినట్లు సి ఐ నవీన్ తెలిపారు.

## పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ ర్యాలీ




**కమలాపూర్, ఫిబ్రవరి 4 (నినాదం):** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ప్లే కార్డులు పట్టుకొని అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాన్సర్‌ను జెయిద్దాం ఆరోగ్యవంతమైన జీవితం గడుపుదాం అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా నాగరాజు మాట్లాడుతూ క్యాన్సర్ పట్ల ప్రజల్లో ఉన్న భయాందోళనలను తొలగించి, ముందస్తు అవగాహన కల్పించడమే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశమని తెలిపారు.క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే 70 నుండి 90 శాతం వరకు నయం చేసే అవకాశం ఉంటుందన్నారు.30 ఏళ్లు పైబడిన మహిళలు క్రమం తప్పకుండా రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ధూమపానం, మద్యం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలని, పౌష్టికాహారం, వ్యాయామం ద్వారా క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ రవీందర్, స్టాఫ్ నర్స్ సరిత, టిబి మోడల్ పర్సన్ ప్రభాకర్, ఏ ఎన్ ఎం శశికళ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులను పరిశీలించిన సర్పంచ్ సుమిత



**చింతపల్లి, ఫిబ్రవరి 4(నినాదం):** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న గ్రామీణ ఉపాధి హామీ పనులను ఆ గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు.ఈ పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ పనులను నాణ్యతతో. పారదర్శకంగా చేపట్టాలని సంబంధిత అధికారుల తో అన్నారు.అనంతరం ఆమె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు. కేంద్రానికి వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.ప్రాథమిక పాఠశాల లో విద్యార్థిని,విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి వడ్డించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట వార్డు సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి







## ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 4 (నినాదం) :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దాంసింగ్ అన్నారు. ఏదుల మండల కేంద్రంలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కోఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్ 2,4 వాలంటీర్ల శీతాకాల శిబిరం బుధవారం ఆరవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా సామాజిక అవగాహన ర్యాలీ నిర్వహించగా ఈ ర్యాలీని ఏదుల గ్రామ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ వంశీధర్ ప్రారంభించారు.ఈ ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లు ప్రజల్లో మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, బహిరంగ మలవిసర్జన నియంత్రణ, సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు, ప్లాస్టిక్ నివారణ, పర్యావరణ సమతుల్యత, డ్రగ్స్ వినియోగంపై అవగాహన కల్పించారు. **దేశ యువత యొక్క బాధ్యత, ఓటర్ యొక్క సామాజిక బాధ్యత** వంటి అనేక అంశాలపై అవగాహన కల్పిస్తూ గ్రామంలోని ప్రతి వార్డులో తిరిగారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం అధికారి దామ్ సింగ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు యోగపై వివిధ రకాల ఆసనాలు, నిజజీవితంలో ఆరోగ్య కరమైన జీవనాన్ని సంపాదించడానికి యోగా ప్రతినిత్యం ఎలా అభ్యాసనం చేయాలో నేర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాఘవేంద్ర, లెక్చరర్ వెంకటస్వామి, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం కప్ మండలస్థాయి పోటీలు

**మహాముత్తారం, ఫిబ్రవరి 04(నినాదం):** సీఎం కప్ మండల స్థాయి పోటీలను మహాముత్తారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో క్లస్టర్ లెవల్‌లో గెలిచిన క్రీడాకారులు మండల స్థాయిలో పోటీపడ్డారు. వాలిబాల్, ఖోఖో, కబడ్జీ ఆటలు నిర్వహించగా ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. మండల స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు నియోజకవర్గస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో సర్పంచ్ కొండగొర్ల బాపు, తహసిల్దార్ శ్రీనివాస్ , ఎంపీడీవో నిశాంత్ , ఎంఈఓ రవీందర్ రెడ్డి , ఎస్సై మహేష్ , పాఠశాల హెచ్ఎం సురేందర్ రెడ్డి , అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శైలజ ,ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు ముమ్మర చర్యలు

**కోదాడ, ఫిబ్రవరి 4(నినాదం):** సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు గ్రామంలో సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ దోమల నివారణకు చర్యలు చేపట్టారు. గ్రామంలో డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకకుండా కాలువల్లో దోమల మందు పిచికారి చేయించారు. మురుగు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఇంటి పరిసరాలలో మురుగు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామస్థులకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉపసర్పంచ్ భూక్యా నాగమణి రవి, వార్డు సభ్యులు పానుగోతు రాధాకృష్ణ ,గుగులోతు వస్య తదితరులు ఉన్నారు.



# ర్యాంకులు సాధించి నగదు బహుమతి పొందండి

## మేనేజర్ నాగరాజు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 4 (నినాదం):** ప్రస్తుత సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వచ్చే మార్చిలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ర్యాంకులు సాధించి నగదు బహుమతి పొందాలని శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ మేనేజర్ మదుపు నాగరాజు కోరారు. మంగళవారం త్రిపురారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో శ్రీరామ్ ఇన్సూరెన్స్ ద్వారా పదో తరగతి విద్యార్థులకు ఇవ్వనున్న బహుమతుల విషయమై అవగాహన కల్పించారు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ కామ మండల స్థాయిలో రేకులు సాధించిన వారికి ఐదు లక్షల నుండి పది వేల నగదుబహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధిస్తే 5 లక్షల బహుమతి పొందచ్చని రెండో స్థానం సాధిస్తే మూడు లక్షలు, జిల్లాస్థాయిలో రెండు లక్షలు నియోజకవర్గ స్థాయిలో లక్ష రూపాయలు సాధించవచ్చని చెప్పారు. మండల స్థాయిలోనూ పదివేల రూపాయలు నగదు బహుమతి



అందజేయనున్నట్లు తెలిపారు. శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా విద్యార్థుల ప్రోత్సహించేందుకు 2.2 కోట్ల రూపాయల వ్యయాన్ని చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ అధికారులు పాండు,శ్రీను, ఉపాధ్యాయులు సత్యనారాయణ నరసింహస్వామి,లక్ష్మీ మాలోతు దశరథ నాయక్,శ్రీనివాస్,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## గొండ్రియల ప్రజలు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం



**కోదాడ, ఫిబ్రవరి 4 (నినాదం):** గోండ్రియాల గ్రామ ప్రజల వినూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కోదాడ సబ్ పోస్ట్ మాస్టర్ కుమార్ అన్నారు. ఆడపిల్ల జన్మిస్తే మన ఊరు మహాలక్ష్మి కార్యక్రమంలో భాగంగా ఎంతోకొంత నగదును డిపాజిట్ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భాగంగా బుధవారం ఐదుగురి ఆడబిడ్డలు బట్ట దీపనివత,నెల్లూరు ప్రవీణ్య,ఉప్పల అమూల్య ఆకాశ్,మాగి రష్మిక,రాయల మన్విత లకు15,116 రూ .నగదు డిపాజిట్ బాండ్లను వారి తల్లిదండ్రులకు అందజేశారు. సర్పంచ్ లచ్చయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా సీఎం కప్ మండలస్థాయి క్రీడల పోటీలు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 4, (నినాదం):** సీఎం మండల స్థాయి క్రీడల పోటీలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ బుధవారం మండల కేంద్రంలో ని జిల్లా పరిషత్ పాఠశాలల మైదానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. స్థానిక తహసీల్దార్ రామారావు మాట్లాడుతూ రాబోయే ఒలంపిక్స్ కి భారత క్రీడాకారి ఎక్కువ సంఖ్యలో పాల్గొని భారతదేశానికి ఎక్కువ పథకాలను తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు వ్యాయామ ఉపాధ్యాయులకు టీ షర్టులను పంపిణీ చేశారు.అనంతరం పోటీలలో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ భవాని, ఎంఈఓ పురుషోత్తం రెడ్డి, ఉప సర్పంచ్ తుంగల శ్రీజ, సీఎం కప్ మండల క్రీడల ఇంచార్జి అర్జున్, పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, కళ్యాణి, సరావత్ సుల్తానా తో పాటు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద పద్మశాలి కుటుంబానికి అండగా పద్మశాలి సంఘం



**కమలాపూర్ ఫిబ్రవరి 4 (నినాదం):** కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన గడ్డం ఆగయ్యఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద చేనేత కార్మికుడు ఆగయ్య మృతి చెందగా, భార్య మనమ్మ ఒంటరిగా మిగిలింది. ఆగయ్య కుటుంబాన్ని బుధవారం కమలాపూర్ పద్మశాలి సంఘ నేతలు పరామర్శించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అదేవిధంగా 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ సీనియర్ నాయకులు స్వర్గం రవి అందించిన 5 వేల రూపాయల నగదును పంపిణీ చేశారు.కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు బొప్ప శివశంకర్,సంఘ నేతలు పులికంటి రాజేందర్, మెండు రమేష్,తుమ్మ శోభన్ బాబు, బైరి సహదేవ్, కనుకుంట్ల అరవింద్,చేరాల రోహిత్, ఆడెపు శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధి మాంద్యం పిల్లల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**నెల రోజుల లోపు చిల్డ్రన్ హోమ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి**
**సుల్తానాబాద్ పర్యటించిన కలెక్టర్**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 04 (నినాదం):** బుద్ధి మాంద్యం పిల్లల అభివృద్ధికి ప్రణాళికాబద్ధం గా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం ఆయన సుల్తానాబాద్లో విస్తృతంగా పర్యటించారు.సుల్తానాబాద్ పట్ట ణంలో బుద్ధి మాంద్యం పిల్లలకు ఏర్పాటు చేసిన పాఠశాల, చిల్డ్రన్ హోమ్, వృద్ధాశ్రమం, ఔషధ గోడౌన్ ను కలెక్టర్ సందర్శించారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ,జిల్లా బుద్ధి మంద్యం పిల్లలకు ఏ ర్పాటుచేసిన పాఠశాలలో వారి అభివృద్ధి చెందు తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశా రు. పిల్లలకు అవసరమైన ఫిజియోథెరపీ సేవలు పూర్తి స్థాయిలో అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రి లో ఉన్న ఫిజియోథెరపిస్ట్ సేవలను పూర్తి స్థాయి లో వాడుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎదుగు దల సరిగ్గా లేని పిల్లలకు ఏర్పాటు చేసిన ప్రత్యేక వార్డును వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. వృద్ధాశ్రమం కు సరఫరా చేసిన వస్తువులను త నిఖీ చేసి త్వరగా వృద్ధాశ్రమం ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. చిల్డ్రన్ హోమ్ నిర్మాణ ప నులు ఆలస్యం కావడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గట్టేపల్లి లోని ఎం.పి .పి.ఎస్. పాఠశాల ను సందర్శించి విద్యార్థుల హా జరు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఔషధ గోడౌన్ లోమెడిసిన్ స్టాక్ కట్టుదిట్టంగా మెయింటైన్ చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం



**మంథని ఫిబ్రవరి 4 (నినాదం) :** మల్లారం గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం అందజేసి ఉదరత స్వభావం చాటుకున్నారు. బుధవారం మంథని మండలం మల్లారం గ్రామానికి చెందిన దూడ పాక అక్షర అరెందా జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నది. అక్షర హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన సందర్భంగా మల్లారం గ్రామ సీనియర్ నాయకులు పొట్ల శ్రీకాంత్ విద్యార్థిని అక్షర కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య జీవితంలో ఉన్నత స్థాయికి చేర్చుతుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సూచించారు. చదువుకునే వారికోసం సాయం చేయడానికి ఎల్లప్పుడు ముందు ఉంటారని తెలిపారు. పొట్ల శ్రీకాంత్ స్వయంగా విద్యార్థిని అక్షర కు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ నరసింహ రావు, డీలర్ రాజేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూరి జగన్నాథ్ వెళ్లిన నిర్మల్ డిపో బస్సులు



**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి 04.(నినాదం):** ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి బుధవారం రోజు 2 బస్సులు పూరి జగన్నాథ్ వెళ్లినట్లు డిపోమేనేజర్ కే పండరి తెలిపారు.ఈ బస్సులు నిర్మల్ నుండి అన్నవరం సత్యనారాయన టెంపుల్, సింహాచలం అప్పన్న , అర్సవెల్లి సూర్యనారాయణ టెంపుల్, పూరి జగన్నాథ్ టెంపుల్, కోణార్క్ సన్ టెంపుల్ , విశాఖ పట్నం బీచ్ ద్వారకా తిరుమల చూసుకొని తిరిగి 9 వ తేదీ నిర్మల్ చేరుకుంటుంది. ఆర్టీసీని ఆదరించి రెండు బస్సులు ఫుల్ చేసిన (ప్రయాణికులకు ) భక్తులకు ధన్యవాదాలు అని డిపోమేనేజర్ తెలిపారు.మార్చి లో మల్లి పూరి జగన్నాథ్ ,అయోధ్య, కాశి,రామేశ్వరం , గోవా, కొల్హాపూర్, పండరిపూర్, తుల్జాపూర్ టూర్ లు ఉంటాయని భక్తులు సద్వినియోగ పరచుకోవాలని ఆయన తెలిపారు. పూజలు నిర్వహించి ఈ బస్సులను ప్రారంభించారు.ఈ కార్యక్రమములో ఎస్.టి. ఐ.శకుంతల , రిజర్వేషన్ ఇంచార్జ్ టి. వి.రమణ, ఆర్.గంగాధర్ డి. గంగన్న భక్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలి

**స్వచ్ఛ సెహర్ జోడీ**
**భారత్ మిషన్ ప్రాజెక్టు హెడ్ యశ శ్రీ రెడ్డి**



**మంథని ఫిబ్రవరి 4( నినాదం) :** పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్వచ్ఛ సెహర్ జోడీ భారత్ మిషన్ ప్రాజెక్టు హెడ్ యశశ్రీ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు)లో తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం పైన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతోని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని ఆమె తెలిపారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి పారిశుద్ధ్య కార్మికులకు సహకరించాలని ఆమె సూచించారు. ఇంటింటికి కంపోస్ట్ ఎరువు తయారీ ఏర్పాటు చేసుకోవాలని ఆమె తెలిపారు. పొడి చెత్తను ఎట్టి పరిస్థితుల్లో కాల్చడం చేయకూడదని ఆమె వివరించారు. చెత్తను కాల్చడం ద్వారా కాలుష్యం దెబ్బతింటుందని, చెడు వాయువులు వ్యాప్తి చెందుతాయని ఆమె పేర్కొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే సమాజం శుభ్రంగా ఉంటుందని, అందరూ కలిసికట్టుగా ముందుకు వస్తేనే సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. విద్యార్థి దశ నుండే చెత్తను మేనేజ్మెంట్ చేయడం నేర్చుకోవాలని ఆమె సూచించారు. చెత్తను మేనేజ్మెంట్ చేయడం ద్వారా అనేక రకమైన రోగాల నుండి రక్షించుకోవచ్చు అని ఆమె వివరించారు. స్వచ్ఛ సెహర్ జోడీ భారత్ మిషన్ కార్యక్రమంలో భాగంగా మంథని మున్సిపల్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులతో ప్రాజెక్టు టీం సమావేశం అయ్యారు. పారిశుద్ధ్య కార్మికులకు పలు రకాల సూచనలు ఆమె చేశారు. ఇటువంటి కార్యక్రమానికి సహకరించినందుకు మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి, మంథని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రవి, స్వచ్ఛ భారత్ సెహర్ జోడీ ఐఇసి ఎక్స్పర్ట్ అఖిల్, ఎల్ డబ్ల్యూ ఎం ఎక్స్పర్ట్ రజనీకాంత్ ప్రసాద్, గురుకుల పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అపోహలు వీడండి.. అవయవ దానంకు ముందుకురండి

**సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి**
**సింగరేణి అర్జీ-2 ఎంవీటీసీలో ట్రైనర్స్ కీ అవేర్నెస్**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి4 (నినాదం):** యువతరం నేత్ర అవయవ దానం పై అపోహలు వీడి సమాజహితం కొరకు ముందుకు రావాలని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్. లింగ మూర్తి అన్నారు. బుధవారం సింగరేణి సంస్థ రామగుండం రీజియన్-2 డివిజన్ లోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్(ఎంవీటీసీ)లో ట్రైనర్స్ కీ నేత్ర అవయవ దానం పై నిర్వహించిన అవేర్నెస్ ప్రోగ్రాం కి ముఖ్యఅతిథిగా హాజరై అవగాహన కల్పించారు. మానవ మనుగడకు మహోపకారం నేత్ర అవయవ, శరీరదానం అన్నారు. మరణానంతరం మట్టిలో వృధాగా కలిసిపోయే నేత్ర అవయవ, శరీరాన్ని దానం చేస్తే ఎందరికో మేలు జరుగుతుందన్నారు. నేత్రదానంతో అందుల జీవితాల్లో వెలుగులు నింపినవారవుతారని, అవయవ దానంతో మరికొందరికి పునర్జన్మ ప్రసాదించిన వారవుతారని, అలాగే శరీర దానంతో భావీ వైద్య విద్యార్థుల పరిశోధనలకు కృషి చేసినవారవుతారని క్లుప్తంగా వివరించారు. ఎలాంటి అపోహలు పడకుండా యువతరం నేత్ర అవయవ శరీర దానాలకు ముందుకు రావాలని అవగాహన కల్పించారు. సమాజహితనికి మేము సైతం అని ట్రైనింగ్ పొందుతున్న 50మంది సింగరేణి యువ ఉద్యోగులు, అప్రెంటిస్లు నేత్ర అవయవ శరీర దానాలాకు ముందుకు రాగ వారికీ డోనర్ కార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీటీసీ మేనేజర్ సురేష్, ట్రైనింగ్ మేనేజర్ విశ్వనాధ్ రెడ్డి లతో పాటు ట్రైనింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చైన్ మేన్ ఈ.రఘు సస్పెండ్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి4 (నినాదం) :** విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చైన్ మేన్ ఈ.రఘు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో డిప్యూటీషన్ పై చైన్ మేన్ గా పని చేస్తున్న ఈ.రఘు విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనేకసార్లు మెమోలు జారీ చేసినప్పటికీ ఎటువంటి మార్పు లేకుండా జనవరి 13, 2026 నుంచి ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించామని మంథని ఆర్.డి.ఓ.నివేదిక సమర్పించారని అన్నారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి కమాన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మేన్ గా పనిచేస్తున్న ఈ.రఘు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ధర్మారం, జిపి కార్యదర్శి సస్పెన్షన్



**ధర్మారం ఫిబ్రవరి 4 (నినాదం) :** ధర్మారం గ్రామపంచాయతీ సెక్రటరీ, కుడి క్యాల రవి, నీ కలెక్టర్ సస్పెన్షన్ చేస్తూ ఈరోజు ఉత్తర్వులు జారీ చేశారు. గ్రామపంచాయతీ సెక్రటరీగా గత కొంతకాలం నుండి సేవలం దిస్తున్న రవిని ఇంటి పన్ను అలాగే జనరల్ ఫండ్ ను కూడా ఎస్టీఓల జమ చేయకుండా సొంతనికి వాడుకున్నట్లు ఎంక్వయిరీలో తేలడంతో సస్పెన్షన్ చేసినట్లు పంచాయతీ అధికారి రమేష్ తెలిపాడు.

# పెద్దపల్లి మున్సిపాలిటీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఐటీ పార్కు**
**పట్టణంలో అనేక సంక్షేమ పథకాలు**
**మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎమ్మెల్యే విజయరమణ రావు**



**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి4 (నినాదం) :** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రం లోని గోల్డెన్ తులిప్ బ్యాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే విజయరామరావు తో కలిసి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడారు.ఈ సమావే శంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,బి.ఆర్.ఎస్ హయంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విచ్చిన్నం చేసిన కూడా కాంగ్రెస్ పార్టీ దాన్ని గాడిలో పెట్టి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకెళ్తున్నామని అన్నారు. బి.ఆర్.ఎస్ 10 ఏళ్ల పరిపాలనలో పట్టణాలను,పల్లెలను గాలికొదిలేసారని,ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. ఎన్నికలు వస్తె అడ్డగోలుగా మాటలు చెప్పే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ మరియు బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి పెద్దపల్లి జిల్లాకు నిధులు కేటాయించలేదని ఆరోపించారు.పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఐటీ పార్కును మంజూరు చేస్తామని, గత బి.ఆర్.ఎస్ పార్టీ డబుల్ బెడ్ రూమ్ లను అరకొరగా కట్టి లబ్ధిదారులకు అందించలేదని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డబుల్ బెడ్ రూం లకు మౌలిక సదుపాయాలు కల్పించి అందించిన ఘనత మీ ఎమ్మెల్యే విజయరమణ రావు అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొడుకు జ్ఞాపకార్థం దివ్యాంగులకు అన్నదానం

**ఆర్ పి రమాదేవి**



**సుల్తానాబాద్, జనవరి 4(నినాదం):** తన కొడుకు జ్ఞాపకార్థం సుల్తానాబాద్ మండల కేం ద్రంలోని దివ్యాంగులపున ర్వాస కేంద్రంలో ది వ్యాంగుల కు అన్నదాన కార్యక్రమం ఆర్ పి రమా దేవి నిర్వహించారు. బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ పి రమాదేవి రాజేశం దంపతుల జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వ హించి వారి ప్రయాణ చార్జీలకై ఐదు వందల రూ పాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి రమాదేవి, కుమారుడు సాయి కుమార్ మండల సమాఖ్య అటెండర్ లక్ష్మి సెంటర్ సిబ్బంది పాల్గొ న్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులు రమాదేవి కుటుంబానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలి

**అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ**



**గోదావరిఖని, ఫిబ్రవరి4(నినాదం):** కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు, ప్రవర్తన నియమావళిని తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణ శ్రీ అన్నారు. బుధవారం ఎన్.టి.పి.సి, పి.టి.ఎస్ లోని కాకతీయ కళ్యాణ మండపంలో రామగుండం నగర పాలక సంస్థ ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులతో ఎన్నికల విధివిధానాలు, నిబంధనలు, నియమావళి పై సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాల పై ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్ బుక్ అభ్యర్థులకు అందజేసి బుక్ లో పేర్కొన్న నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని అన్నారు. ఏవైనా సందేహాల ఉంటే క్లారిఫికేషన్ కోసం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎలెక్షన్ సెల్ లో, రిటర్నింగ్ అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ప్రచారంలో ఉపయోగించే వాహనాలకు నగర పాలక సంస్థ నుండి తప్పనిసరిగా అనుమతి పొంది వాహనం పై ప్రదర్శించాలని తెలిపారు. ఎన్నికల ఖర్చు రూ 1.50 లక్షలకు మించకూడదని అన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన రేట్ల ప్రకారం అభ్యర్థి ఖర్చు లెక్కించడం జరుగుతుందని స్పష్టం చేశారు.డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి మాట్లాడుతూ..ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు చేసేందుకు తగిన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేసి నిత్యం నిఘాతో పాటు తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఎన్నికల కోడ్ ను ఎవరైనా ఉల్లంఘిస్తే డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ,నగర పాలక సంస్థ కార్యాలయంకు సమాచారం అందించాలని కోరారు. గోదావరిఖని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మడత రమేష్ మాట్లాడుతూ.. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రచారంలో భాగంగా మైకులు,లౌడ్ స్పీకర్, డిజేలు వినియోగం కొరకు మీ సేవా కేంద్రాల్లో ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకుని పర్మిషన్ పొందాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ర్యాలీలు, బహిరంగ సభలకు ముందస్తుగా పోలీసులకు సమాచారం అందించి అనుమతి పొందాలన్నారు. అనంతరం పోటీ చేసే అభ్యర్థులు అనురించాల్సిన ప్రవర్తన నియమావళి పై ట్రైనర్స్ స్వరూప్ చంద్, శ్రీనివాస్ లు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించి, సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, వ్యయ పరిశీలకులు సుజాత, కృష్ణ మోహన్, రవి బాబు, నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ వేంకటే శ్వర్లు, ఎసిపి శ్రీహరి, టిపిఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ జీడీకే వన్ టౌన్, టూ టౌన్ సిఐలు ఇంద్రసేనా రెడ్డి, ప్రసాద రావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వం

**హక్కులను కాలరాసేందుకే**
**నూతన లేబర్ కోడ్స్**
**ఐ.ఎఫ్.టి.యు**
**రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ.వెంకన్న**



**యైటింక్లయిన్ కాలనీ, ఫిబ్రవరి4(నినాదం):** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని, కార్మిక కార్మిక సంఘాల హక్కులను కాలరాసేందుకే నూతన లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టిందని సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐ.ఎఫ్.టి.యు) రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఏ.వెంకన్న ఆరోపించారు. బుధవారం అర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2లోని సీ గ్రూప్ మ్యాన్ పవర్ సెక్షన్ వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్ కు అయన ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం నియంతలా వ్యవహరిస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని అందులో భాగంగానే పోరాటాలతో సాధించుకున్న కార్మిక వర్గ హక్కులు, కార్మిక సంఘాల హక్కులను కాలరాసేందుకే నూతన లేబర్ కోడ్స్ ప్రవేశపెట్టిందని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడ్స్ తో కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, కోడులను వెంటనే రద్దు చేయాలని అన్నారు. విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు అనుగుణంగా మార్పులు చేసిం దని మండిపడ్డారు. విరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబరు కోడులను అమలు చేసేందుకు కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను అవాలంభిస్తున్న కేంద్ర బీజేపీ సర్కార్ తీరును నిరసిస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐ.ఎఫ్.టీ.యు నాయకులు మోహన్, రాకేష్, సురేష్, రాజు, నాగరాజు, ఓదెలు, శ్రీనివాస్, రాజయ్య, సంపత్ పాల్గొన్నారు.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణ బాధ్యతాయుతంగా నిర్వహించాలి



**మంచిర్యాల, ఫిబ్రవరి 4 (నినాదం):** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా బ్యాలెట్ పేపర్ల ముద్రణలో అప్రమ త్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో బ్యాలెట్ పేపర్ల ముద్రణ కొరకు ఎంపిక చేసిన శారద ప్రింటింగ్ ప్రెస్ ను కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్ తో కలిసి ఆకస్మికంగా సందర్శించి ముద్రణ ప్రక్రియను పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ల ప్రక్రియ ముగిసిందని, నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అర్హత గల అభ్యర్థులకు నిబంధనల ప్రకారం ఎన్నికల గుర్తులు కేటాయిం చడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లలో 240 మంది, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని 34 వార్డులలో 173 మంది, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులలో 107 మంది, క్యాతనపల్లి మున్సిపల్ పరిది.లోని 22 వార్డులలో 113 మంది, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని 15 వార్డులలో 60 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొ రేషన్, 4 మున్సిపాలిటీలలో మొత్తం 693 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలి పారు. ఈ నేపథ్యంలో ఎన్నికల పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం గుర్తులు కేటాయించడం జరిగిందని, ప్రింటింగ్ ప్రెస్ యాజమాన్యం బ్యాలెట్ పేపర్ల ముద్రణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తాం

**కాలేజీ గ్రౌండ్ లో వాకర్స్ కోసం ప్రత్యేక ట్రాక్ నిర్మాణం**
**వ్యాయామం కోసం ప్రత్యేక జిమ్**
**గ్రౌండ్ లో స్పెషల్ డ్రైనేజీ సిస్టం**
**పురాతన భవనం పూర్తి గ్రౌండ్ ను వెడల్పు చేస్తాం**
**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 04(నినాదం):** సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం వాకర్స్ అసోసి యేషన్ సభ్యులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయ రమణారావు మార్నింగ్ వాక్ చే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వా కర్స్ కోసం గ్రౌండ్లో ట్రాక్ నిర్మాణం చేపడతామని తెలిపారు. పాత గదులను కూల్చివేసి గ్రౌండ్ను వెడల్పు చేస్తామని చెప్పారు. అలాగే గ్రౌండ్లో డ్రై నేజీ సిస్టం ఏర్పాటు చేస్తామని వివరించారు. వ్యాయామ కోసం ప్రత్యేక జిమ్ తో పాటు ఇ న్స్టుమెంట్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. తా ను చదివిన కాలేజీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమ న్నారు. ఇది తన అదృష్టమని పేర్కొ న్నారు. ఇందులో భాగంగా హైస్కూల్ కు కొత్త భవనం నిర్మిస్తున్నట్లు వివరిం చారు. సుల్తానా బాద్ పట్టణం నిరంతర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని అన్నారు. ఇప్పటికే సుల్తానాబాద్ ప ట్టణాన్ని 2 సంవత్సరాల కాలంలో రూ.20 కోట్లతో అభివృద్ధి చేశామని, మరిన్ని అభివృద్ధి పనులకు రూ .15 కోట్ల పనులు జరుగు తున్నాయని చె ప్పారు. పెద్ద చెరువును 8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్ గా ఏర్పాటు చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి రూ.4 కోట్లతో నూతన గెస్ట్ హౌస్ భవనాన్ని నిర్మాణం చేస్తామని, కొత్త ము న్సిపల్ ఆఫీస్ భవనాన్ని నిర్మిస్తామని ప్రకటించా రు. తెలంగాణ చౌరస్తా నుండి గట్టేపల్లి క్రాసింగ్ వరకు రూ. 7 కోట్ల 50 లక్షలు తో సెంట్రల్ లైటింగ్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. సుల్తానా బాద్ పట్టణంలో దాదాపు 220 కి పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నా మని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో అభి వృద్ధి శూన్యమన్నారు. ప్రజలు తమ పనితీరును, అభివృద్ధి పనులను చూసి ఓట్లు వేయాలని ఆయ న విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలి పిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్న య్య గౌడ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పెద్ద సంఖ్య లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## అధికార పార్టీతోనే..
# అభివృద్ధి సాధ్యం

### 21వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాయి ప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం):**



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగుర్ల ప్రేమ్ సాయి విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. జమ్మికుంటలో నీలకంఠ వస్త్ర దుకాణంతో సుపరిచితమైన నాగుర్ల కుటుంబానికి చెందిన ఆయనకు స్థానికుల నుంచి మంచి మద్దతు లభిస్తోంది. ఈ సందర్భంగా ప్రేమ్ సాయి మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారం అధికార పార్టీతోనే సాధ్యమని అన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు. 21వ వార్డు ప్రజలు తమ అమూల్యమైన ఓటు హక్కును ఆలోచించి వినియోగించుకోవాలని ఆయన కోరారు. తనను గెలిపిస్తే నాయకుడిగా కాకుండా ప్రజల సేవకుడిగా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఆరు గ్యారెంటీలతో పాటు సంక్షేమ పథకాల అమలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొంటూ, కాంగ్రెస్ జెండా మున్సిపాలిటీలో ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# చల్లా గెలుపునకు ప్రజల పూర్తి మద్దతు

### డివిజన్‌లో బీఆర్ఎస్ హవా.. ఇంటింటా పెరుగుతున్న కారు గుర్తు జోరు.. అభివృద్ధే లక్ష్యంగా ప్రజల్లోకి నాయకులు

### 50 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి చల్లా రవీందర్ రెడ్డికి నీరాజనాలు

**రామగుండం, ఫిబ్రవరి 04 (నినాదం)**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 50 వ డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా రవీందర్ రెడ్డి తరఫున ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. "మీ ఓటే మీ భవిష్యత్తు" అనే నినాదంతో ఇంటింటా తిరుగుతూ నాయకులు ప్రజలను చైతన్యపరుస్తున్నారు. డివిజన్ ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, పరిష్కారాల దిశగా ముందుకు సాగుతున్నామని పార్టీ నాయకులు స్పష్టం చేశారు. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో తీసుకువచ్చిన మార్పులను గుర్తు చేశారు.

**అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌కు బలం**

రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు – ప్రతి అంశంలో స్పష్టమైన



ప్రగతి: డివిజన్‌లో రోడ్ల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ వంటి



కీలక అంశాల్లో చేసిన కృషిని ప్రజలకు వివరించారు. సమస్యలు ఉన్న చోట తాము వెనక్కి తగ్గలేదని, ప్రజల అవసరాలే తమ పాలనకు దిశానిర్దేశమని నాయకులు తెలిపారు. మరోసారి అవకాశం ఇస్తే 50 వ డివిజన్‌ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలిపేలా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.

**సంక్షేమం , అభివృద్ధి = బీఆర్ఎస్ పాలన**

ప్రజల మద్దతే గెలుపు లక్ష్యం

ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని చల్ల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో స్థానికంగా కూడా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలు ఓటు వేసేముందు ఆలోచించాలని, అభివృద్ధిని కొనసాగించాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.





## బెంద్రం ఇంటింటి ప్రచారం
# మద్దతుగా నిలుస్తున్న సబ్బండ జనం

### వార్ వన్ సైడే అంటున్న 23వ డివిజన్ ప్రజలు
### రాజన్నకు తమ్ముడిగా రాజిరెడ్డికి నీరాజనాలు

**రామగుండం, ఫిబ్రవరి 04(నినాదం):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి బెంద్రం రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఉత్సాహంగా కొనసాగుతోంది. ప్రగతి నగర్ ప్రాంతంలో ఆయన చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇస్తున్నారు. మౌలిక వసతులైన తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి కీలక అంశాలపై తన ప్రణాళికలను ప్రజలకు వివరించారు. స్థానికంగా ఉన్న పరిచయాలు, సేవాభావం, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం వల్ల ఆయనపై విశ్వాసం పెరుగుతోందని నిత్య ప్రచారమే చెబుతోంది. మహిళలు,



యువత, వృద్ధులు పెద్ద సంఖ్యలో ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్న రాజిరెడ్డి ప్రచారం కొనసాగుతుండటంతో, 23వ డివిజన్‌లో రాజకీయ వాతావరణం ఉత్సాహంగా మారింది. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మార్గదర్శకంలో ముందుకెళ్లే సొంత తమ్ముడిగా భావించిన డివిజను ప్రజలు రాజిరెడ్డికి నీరాజనాలు పలుకుతున్నారు.

## నిజాయితీ నాయకత్వానికి
# 20వ వార్డు ప్రజల అండ

### ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్ అభ్యర్థి ఉషా సతీష్ రెడ్డి





**జమ్మికుంట, ఫిబ్రవరి 4 (నినాదం):**

జమ్మికుంట మున్సిపాలిటీ 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్రం ఉషా సతీష్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బుధవారం ఆమె భర్త ఎర్రం సతీష్ రెడ్డితో కలిసి కొత్తపల్లి ఏరియాలో విస్తృత ప్రచారం నిర్వహించగా, కాలనీ ప్రజలు ఆదరించి ఆశీర్వదించారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన నాయకుడు ఎర్రం సతీష్ రెడ్డి సేవలను గుర్తించి, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు ఆయనకు జమ్మికుంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించారు. ప్రస్తుతం మున్సిపాలిటీ ఎన్నికల్లో ఆయన సతీమణి ఉషా సతీష్ రెడ్డి 20వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసమే తమ బలమని, గెలిపిస్తే మున్సిపాలిటీలో అడుగుపెట్టి వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని పేర్కొన్నారు. నాయకులుగా కాకుండా సేవకులుగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఈనెల 11న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. కాలనీల్లో లభిస్తున్న ఆదరణ తమకు విజయంపై నమ్మకం కలిగిస్తోందని తెలిపారు.



# అభివృద్ధే ధ్యేయం...సంక్షేమమే లక్ష్యం

### ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ బిడ్డగా సేవచేస్తా
### 29వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి మాచర్ల రాజు విస్తృత ప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి04 (నినాదం):**

అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ప్రజలకు నిరంతరం సేవలందిస్తానని 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాచర్ల రాజు అన్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 29వ వార్డులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించి, ప్రజల ఆశీర్వాదాలు కోరారు.ఈ సందర్భంగా మహిళలు తమ ఇంటి బిడ్డగా మాచర్ల రాజును ఆదరించి సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకున్న రాజు, ప్రతి ఒక్కరి నమ్మకానికి తగ్గట్టు పనిచేస్తానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా మాచర్ల రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, సన్న బియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఉచిత ఆర్టీసీ ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు వంటి



పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా సంక్షేమ దృక్పథానికి నిదర్శనమని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండటం అత్యవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులతో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.29వ వార్డులోని ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, మార్కెట్ పునరుద్ధరణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు తాను సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ప్రజలందరూ తమ ఇంటి బిడ్డగా ఆదరించి, అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని మాచర్ల రాజు కోరారు.



## సేవే నినాదం...
# అభివృద్ధే లక్ష్యం

### సమస్యలపై అవగాహన,పరిష్కరించాలనే తపన
### ప్రజాసేవకు స్వప్న ఆనంద్ బాబు పయనం
### 60 వ డివిజన్‌లో కాంగ్రెస్ విజయం దిశగా అడుగులు

**రామగుండం ఫిబ్రవరి 04 (నినాదం):**

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 60 వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి స్వప్న ఆనంద్ బాబు రోజురోజుకీ ప్రజల విశేష మద్దతు సాధిస్తూ ముందుకు దూసుకుపోతున్నారు. డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుతున్న ఆయన ప్రస్థానం ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతోంది. ప్రజల నాడి పట్టుకున్న నాయకత్వం 60 వ డివిజన్‌లో స్వప్న ఆనంద్ బాబు పేరు చెప్పగానే ప్రజల్లో విశ్వాసం కనిపిస్తోంది. ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలను వినడం, పరిష్కారానికి కృషి చేయడం వల్ల ఆయనకు డివిజన్‌లో మంచి పేరు ఏర్పడింది. డివిజన్ అభివృద్ధే ప్రథమ ప్రాధాన్యం మౌలిక వసతుల మెరుగుదల, డ్రైనేజీ సమస్యల పరిష్కారం, రోడ్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం వంటి అంశాలను ప్రధాన అజెండాగా చేసుకుని స్వప్న ఆనంద్ బాబు ముందుకు సాగుతున్నారు. 60 వ డివిజన్‌ను ఆదర్శ డివిజన్‌గా మార్చడమే నా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేస్తున్నారు.




**స్వప్న ఆనంద్ బాబు కే మా ఓటు'ప్రజల నినాదం**

డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో "స్వప్న ఆనంద్ బాబు కే మా ఓటు"అనే నినాదాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఆయనకు ఉన్న మంచి పేరు, నిస్వార్థ సేవా దృక్పథం వల్ల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు.60 వ డివిజన్‌లో మార్పుకు సంకేతాలు ప్రజల విశ్వాసం, కాంగ్రెస్ పార్టీ బలమైన మద్దతుతో స్వప్న ఆనంద్ బాబు విజయ దిశగా దూసుకుపోతున్నారని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. 60 వ డివిజన్‌లో ఈ ఎన్నికలు అభివృద్ధికి మైలురాయిగా నిలవనున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

NINADAM CINEMA

## ప్రేమలు సీక్వెల్
# ఆగిపోలేదు

మలయాళ సెన్సేషనల్ హిట్ 'ప్రేమలు' చిత్రానికి సీక్వెల్ రాబోతున్న విషయం తెలిసిందే. 'ప్రేమలు 2' అంటూ ఈ సీక్వెల్ రాబోతుండగా.. తాజాగా ఈ ప్రాజెక్ట రద్దయిందంటూ వార్తలు వస్తున్నాయి. అయితే ఈ వార్తలపై చిత్రబృందం తాజాగా స్పందిస్తూ.. ఈ ప్రాజెక్ట పూర్తిగా నిలిచిపోలేదని కేవలం తాత్కాలికంగా వాయిదా పడిందని స్పష్టం చేసింది. 2024 ఏప్రిల్‌లో ఎంతో గ్రాండ్‌గా ప్రకటించిన ఈ సీక్వెల్‌ను 2025లో ఏడాది విడుదల చేయాలని మేకర్స్ భావించినప్పటికీ,



ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఇది 2026 సమ్మర్‌కి పోస్ట్‌పోన్ అయ్యే అవకాశం కనిపిస్తుంది. మరోవైపు చిత్ర దర్శకుడు గిరీష్ ప్రస్తుతం మమితా బైజు, నివిన్ పాలీలతో కలిసి 'బెత్లెహెం కుటుంబ యూనిట్' అనే మరో ప్రాజెక్టలో బిజీగా ఉండటం కూడా ఒక కారణమని తెలుస్తుంది. తెలుగులో ఎస్.ఎస్. కార్తికేయ ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ, చిత్ర నిర్మాణ సంస్థ 'భావన స్టూడియోస్' నుండి ఈ పుకార్లపై ఇంకా ఎలాంటి అధికారిక స్పందన రాలేదు.



## చిరు మూవీలో
# సారా అర్జున్



మన శంకర వరప్రసాద్ సినిమాతో మెగాస్టార్ చిరంజీవి బ్లాక బస్టర్ అందుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం సమ్మర్‌లో అతడి విశ్వంభర చిత్రం కూడా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. అయితే ఈ సినిమా తర్వాత బాబీతో మెగా 158 సినిమా చేయబోతున్నాడు చిరు. ఈ ప్రాజెక్ట గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఫిలిం నగర్ వర్గాల్లో ప్రస్తుతం హాట్ టాపికగా మారింది. ఈ చిత్రంలో చిరంజీవి కుమార్తెగా ఒక కీలక పాత్ర కోసం 'పొన్నియిన్ సెల్వన్' ఫేమ్, ధురంధర్ సినిమా సారా అర్జున్ పేరును దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈ పాత్ర సినిమాలో అత్యంత కీలకం కానుందని తెలుస్తుంది. అయితే దీనిగురించి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. మరోవైపు చిరంజీవి కెరీర్‌లో ఇదొక ప్రత్యేకమైన మూవీగా నిలిచిపోతుందని మెగా అభిమానులు భారీ అంచనాలు పెట్టుకున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా కన్నడ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్ బ్యానర్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

# తక్షకుడిగా వస్తున్న ఆనంద్ దేవరకొండ

యంగ్ హీరో ఆనంద్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'తక్షకుడు'. గతంలో 'మిడిల్ క్లాస్ మెలోడీస్' వంటి సక్సెస్‌ఫుల్ చిత్రాన్ని అందించిన దర్శకుడు వినోద్ అనంతోజు, ఆనంద్ దేవరకొండ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా టీజర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది. టీజర్ చూస్తుంటే ఇది పక్కా రివెంజ్ డ్రామాగా కనిపిస్తోంది. పెళ్లయిన రోజే తన కుటుంబాన్ని కోల్పోయి, తీవ్ర గాయాలతో అడవిలో పడి ఉన్న యువకుడిని స్థానికులు కాపాడటం, ఆ తర్వాత తన పతనానికి కారణమైన వారిపై అతను తీర్చుకునే ప్రతీకారమే ఈ చిత్ర కథాంశమని అర్థమవుతోంది. ఈ సినిమాలో ఆనంద్ దేవరకొండ మునుపెన్నడూ లేని విధంగా చాలా ఇంటెన్స్ మరియు సీరియస్ లుకలో కనిపిస్తున్నారు. ఆయన డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తున్నాయి. ఇక 'లాపతా లేడీస్' ఫేమ్ నితాన్షీ గోయల్ ఈ చిత్రంతో తెలుగు తెరకు పరిచయం అవుతుండగా, కాలకేయ ప్రభాకర్ కీలకమైన నెగటివ్ రోల్‌లో నటిస్తున్నారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ నిర్మించిన ఈ చిత్రం నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగుతో పాటు ప్రధాన భారతీయ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం ఈ టీజర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ సినిమాపై అంచనాలను పెంచుతోంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787